


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50




ఐఐటీ జగతిపై చెరిగిపోని సంతకం...
మేధోప్రపంచంలో తిరుగులేని దిగ్గజం... నారాయణ
జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో 100 లోపు ఆల్ కేటగిరీ ర్యాంకులు,
AIR 24 KUNCHAM SHIVA HT. No.: 246121222
AIR 25 VIVEK NAGELLI HT. No.: 246157667
AIR 27 BADRINADH VARMA B HT. No.: 246014058
AIR 27 ARJAV JAIN HT. No.: 242002218 (DLP)
AIR 28 SHEKHAR JHA HT. No.: 242031290 (DLP)
AIR 31 SUSHANTH P HT. No.: 246149232
AIR 31 ISHAN GUPTA HT. No.: 242014288 (DLP)
AIR 33 SPARSH GUPTA HT. No.: 247019253 (DLP)
AIR 34 POLISETTY RITISH BALAJI HT. No.: 246161257
AIR 35 SARVAJITH KOLANU HT. No.: 246138129
AIR 36 AARUSH C HT. No.: 241050053
AIR 37 REVANTH ESWAR D HT. No.: 245014025
AIR 40 HARIPREETH P.S HT. No.: 246130165
AIR 40 ARNAV BARANWAL HT. No.: 242052079 (DLP)
AIR 42 SIDDHARTHI VIVEKANAND HT. No.: 246047026
AIR 44 SHRIJANI KOREPAKA HT. No.: 246183040
AIR 45 DHANUSH SANJAY N HT. No.: 246011188
AIR 49 BODIGEPALLY ARNAV B HT. No.: 246166124
AIR 49 AVADH HINDOCHA HT. No.: 241021073 (DLP)
AIR 50 DEV RAJ DAS HT. No.: 242103211
AIR 51 B CHARAN HT. No.: 246161542
AIR 51 RISHI GOUTHAM B HT. No.: 246153396
AIR 54 SAI TEJESH D HT. No.: 246056017
AIR 59 RISHIVARDHAN MAJJI HT. No.: 245014078
AIR 63 HUNDEKAR VIDITH HT. No.: 246163469
AIR 66 MRIGANK GOEL HT. No.: 241007021 (DLP)
AIR 69 SATYAM RAKESH SHARMA HT. No.: 241153239
AIR 69 VARUN SAI POTHULA HT. No.: 246158603
AIR 70 SRI SURYA VARMA D HT. No.: 246124096
AIR 72 B VENKATA SAKETH HT. No.: 246150205
AIR 73 MAHATHI REDDY CH HT. No.: 246049273
AIR 74 BHARATH KUMAR B HT. No.: 245010213
AIR 74 HIMANSHU THALOR HT. No.: 242050438 (DLP)
AIR 75 HEMANTH ALLU HT. No.: 245008033
AIR 76 EPPA LAXMI NARASIMHA HT. No.: 246154128
AIR 77 REVANTH SAI P HT. No.: 245010574
AIR 77 MD EMAAD ARIF HT. No.: 242054030 (DLP)
AIR 78 E SAI SHERVAN HT. No.: 246120066
AIR 81 SRINANDAN M HT. No.: 246162431
AIR 81 SAMNAVDEEP K HT. No.: 245010372
AIR 82 AMBAR GOGIA HT. No.: 2422014235 (DLP)
AIR 85 P SAI SINDHUSH HT. No.: 246121033
AIR 85 BIBASWAN BISWAS HT. No.: 245058146 (DLP)
AIR 87 MORA. ADARSH HT. No.: 246161228
AIR 87 V V AKASH REDDY HT. No.: 246053404
AIR 87 DEVANSH GATTANI HT. No.: 241113047 (DLP)
AIR 88 SATEESH KUMARCHINTU HT. No.: 245007385
AIR 89 JAIVEER SINGH HT. No.: 242061031 (DLP)
AIR 90 KRISHIV GOYAL HT. No.: 241101225
AIR 91 AMAR SINHA HT. No.: 242057008 (DLP)
AIR 94 NV SRI HARSHA HT. No.: 246037052
AIR 94 N NIRMALKUMAR HT. No.: 241110162 (DLP)
AIR 99 TANAY KAKLIYA HT. No.: 242057318 (DLP)
అడ్మిషన్ల కొరకు మీకు దగ్గరలోని బ్రాంచీలను సంప్రదించండి
JEE ADV. Repeater Batch starts from 15th June 2024
Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams
Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice
Scan QR For Admissions
SRAMAYEVA JAYATHE
NARAYANA
EDUCATIONAL INSTITUTIONS
Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344
/TheNarayanaGroup
www.narayanagroup.com

JEE ADVANCED 2024
4,187+
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో JEE ADVANCED 2024
టాప్ 500 లోపు 122 ర్యాంకులు
టాప్ 1000 లోపు 203 ర్యాంకులు

రాజమహేంద్రవరం
fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50


## JEE ADVANCED 2024 ఫలితాలు

Infinity Learn | 39



ALL INDIA 1 RANK

RAGHAV SHARMA
H.T. NO: 242053073* EWS

# శ్రీచైతన్య విద్యార్థులమైన మేము...

## పటిష్ఠమైన ప్రోగ్రాములతో... IITలో సాధించిన ఈ బెస్ట్ ర్యాంకులతో మా తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయిలో ఉంటామని ప్రమాణం చేస్తున్నాం

### ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 10 లోపు 5 ర్యాంకులు

**ALL INDIA OPEN CATEGORY RANK 4** — 337 MARKS / 360
RHYTHM KEDIA
H.T. No: 247025176*

**పరీక్షా విధానంపై పట్టు వచ్చింది**

"నేను IIT-JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీకెండ్ టెస్టులు, యూనిట్ టెస్టులు, గ్రాండ్ టెస్టుల ద్వారా చాలా ప్రశ్నల అధ్యయనం చేయడమే కాకుండా అధ్యాపకుల ప్రోత్సాహమే నన్ను విజేతగా నిలిపాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు."

**ALL INDIA OPEN CATEGORY RANK 6** — 334 MARKS / 360
PUTTI KUSHAL KUMAR
H.T. No: 246150349

**రివిజన్ ప్రోగ్రామ్‌తో నేను ఎంతో నేర్చుకున్నాను**

"నేను IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 6వ ర్యాంక్ సాధించి, నా తల్లిదండ్రుల కలలను సాకారం చేశాను. IIT లక్ష్యంగా రూపొందించిన ప్రోగ్రామ్స్ వల్లనే నేను నా IIT లక్ష్యాన్ని ఈజీగా సాధించాను. IPL Super 60 ప్రోగ్రామ్ లోని 2 గంటల బోధన, 9 నెలల రివిజన్ ప్రోగ్రామ్ లోని పార్టు టెస్టులు, గ్రాండ్ టెస్టులు, వీక్లీ అసైన్మెంట్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు."

P.Kushal kumar

**ALL INDIA OPEN CATEGORY RANK 7** — 333 MARKS / 360
RAJDEEP MISHRA
H.T. No: 241016176*

**ప్రశ్నాపత్రాల స్టాండర్డ్ నన్ను ఎప్పుడూ ఎలర్ట్ చేసింది**

"నాకు IIT-JEEలో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య ప్రోగ్రాములు, స్టడీమెటీరియల్స్, రెగ్యులర్ గ్రాండ్ టెస్టు, Indepth Micro Analysis వల్లనే ఈ విజయం సాధ్యమయింది. గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ డౌట్ క్లియరింగ్ సెషన్లు, సబ్జెక్ట్ వారీగా, కాన్సెప్ట్ బలోపేతం చేసే సెషన్లు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శ్రీచైతన్య బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు."

Rajdeep

**ALL INDIA OPEN CATEGORY RANK 9** — 329 MARKS / 360
DHRUVIN HEMANT DOSHI
H.T. No: 241106162

**నాకున్న ఒత్తిడిని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచారు**

"IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 9వ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. శ్రీచైతన్య ఒత్తిడిలేని శిక్షణ, పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక, స్టడి మెటీరియల్ వల్లనే నేను ఐఐటి క్రాక్ చేశాను. కేర్, మోటివేషన్, హైజీనిక్ ఫుడ్ తో ఇంటిని మరిపించే హాస్టల్ ఎన్విరాన్మెంట్ కారణంగా మాకు చదువుపై ఫోకస్ పెరిగింది. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచిన శ్రీచైతన్య విద్యాసంస్థ మేలు ఎప్పటికి మరచిపోలేను."

Dhruvin

**ALL INDIA OPEN CATEGORY RANK 10** — 329 MARKS / 360
A S S D B SIDHVIK SUHAS
H.T. No: 246119101

**ఎగ్జామ్ ఎనాలసిస్ నా తప్పులను తెలిసేలా చేసింది**

"నేను IIT-JEE 2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ సాధించగలిగానంటే ఇందుకు ప్రధాన కారణమైన శ్రీచైతన్య IPL, Super 60 ప్రోగ్రామ్స్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానము, ఎర్రర్ అనాలసిస్ తో పాటు అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధతో సందేహాలు నివృత్తి చేయడం, మేనేజ్మెంట్ స్నేహ పూర్వక ప్రోత్సాహంతో నా ఆశయానికి వెన్నుదన్నుగా నిలిచిన శ్రీచైతన్యకి కృతజ్ఞతలు."

A.Suhas

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు 30 ర్యాంకులు

| RANK | NAME | H.T. No |
|---|---|---|
| 12 | RAGHAV SHARMA | 242053073* |
| 14 | VEDANT SAINI | 247004173 |
| 16 | BISMIT SAHOO | 242072080* |
| 28 | SHEKHAR JHA | 242031290* |
| 31 | ISHAAN GUPTA | 242014288* |
| 34 | N SIDDHARTH REDDY | 246053446 |
| 38 | AKSHAR ZALA | 241019087* |
| 43 | KESHAV SINGHAL | 242027289* |
| 55 | SATIVADA JYOTHIRADITYA | 246022079 |
| 57 | AADITYA KUMAR | 242067130* |
| 68 | MAYANK JAIN | 247004363 |
| 71 | P V S D SAI MOHITH | 246008172 |
| 74 | HIMANSHU THALOR | 242050438* |
| 77 | MOHAMMAD EMAAD ARIF | 242054030* |
| 83 | AMAAN KHAN | 242026030* |
| 85 | BIBASWAN BISWAS | 245058146* |
| 88 | FENIL MAYANK PATEL | 241006043* |
| 91 | AMAR SINHA | 242057008* |
| 93 | HARDIK AGGARWAL | 247007101* |
| 94 | G N NIRMALKUMAR | 241110162* |
| 95 | UJJWAL SINGH | 242050207* |
| 96 | ANIKET KUMAR | 243035068 |
| 97 | M E VENKATA PARTHIV | 246162250 |
| 99 | TANAY CHETAN KAKLIYA | 242057318* |
| 100 | T V S SAI NAGA BHUSHAN | 246016038 |



### ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

| ఆలిండియా RANK | NAME | H.T. NO |
|---|---|---|
| 1 | BIBASWAN BISWAS* | 245058146 (SC) |
| 3 | SATIVADA JYOTHIRADITYA | 246022079 (OBC) |
| 4 | VASANTA SRIRAJ | 246162238 (ST) |
| 5 | HIMANSHU THALOR* | 242050438 (OBC) |
| 6 | RAJDEEP MISHRA* | 241016176 |
| 8 | P V S D SAI MOHITH | 246008172 (EWS) |
| 9 | M E VENKATA PARTHIV | 246162250 (EWS) |
| 10 | A S S D B SIDHVIK SUHAS | 246119101 |

| ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 100 లోపు | ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 500 లోపు | ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 1000 లోపు | ఆలిండియా ఆల్ క్యాటగిరి 100 లోపు | ఆలిండియా ఆల్ క్యాటగిరి 1000 లోపు |
|---|---|---|---|---|
| 30 ర్యాంకులు | 122 ర్యాంకులు | 203 ర్యాంకులు | 146 ర్యాంకులు | 721 ర్యాంకులు |

## శ్రీచైతన్య విద్యాసంస్థలు

Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net

**4,187+**
JEE ADVANCED - 2024లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

## IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

**VIJAYAWADA**
RAMAN BHAVAN-I :
97040 65666, 96526 99222

**VISAKHAPATNAM**
80740 17511, 91772 06961

**GUNTUR**
97042 88444

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2024 | JEE ADV-2024 | AP EAPCET | TS EAPCET |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

VIZAG
91774 44307

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP/AITS

వార్త

మనిషిలో ఎన్ని సుగుణాలున్నా, విజ్ఞత, వివేకాలు ఉపయోగపడినంతగా మరేవీ ఉపయోగపడవు.

-ప్లినీ

# హక్కుల ఉల్లంఘనవల్లే 'బ్లాక్‌లిస్ట్'!


ప్రపంచ దేశాల్లో భౌగోళిక విస్తరణకాంక్షలు పెరిగిపోవడం, తెగలమధ్య వైరం వెరసి యుద్ధాలకు దారితీస్తోంది. ఇటీవలికాలంలో ప్రత్యేకించి చూస్తే ఉక్రెయిన్‌పై రష్యాదండయాత్ర అలాగే ఏడు నెలలుగా పాలస్తీనా ప్రాంతంపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధకాండ ఈకోవలోనికే వస్తాయి. గతఏడాది హమాస్ ఇజ్రాయిల్ భూభాగంలోకి చొరబడి చేసిన దాడులతో ఇజ్రాయిల్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోయింది. మద్దతిస్తున్న కొన్ని దేశాలపైనా ఇజ్రాయిల్ దాడులకు తెగబడింది. వీటిలో ఇరాన్‌పైన క్షిపణుల దాడిచేసినా ఇరాన్ ప్రతిఘటించడంతో కొంతమేర తగ్గింది. ఇప్పుడు పాలస్తీనాలోని గాజాస్ట్రిప్, రఫా ప్రాంతాలపై ఇజ్రాయిల్ తన క్షిపణులతో విరుచుకుపడుతోంది. ప్రపంచదేశాలు ఈ యుద్ధకాండను నిలిపివేయాలని పదేపదే విజ్ఞప్తులు హెచ్చరికలు చేసినా ఇజ్రాయిల్ పట్టించుకునే స్థితిలోలేదు. ఏకాఏకీన మొత్తం పాలస్తీనా భూభాగాన్ని ఏనాటికైనా ఇజ్రాయిల్‌లో విలీనం చేసుకోవడం ఒక్కటే తమ లక్ష్యం అన్నట్లుగా ఇజ్రాయిల్ భావిస్తోంది. ఈనేపథ్యంలో దాడులకు, దమనకాండకు గురవుతున్న ప్రజల జీవితాలు దుర్భరం అవుతున్నాయి. పొరుగుదేశాలకు వలసలువెళ్లాలన్నా ఆదేశాల్లో మరింతగా అణచివేత ఎదురవుతోంది. దీనితో ఇప్పుడు పాలస్తీనా ప్రజలకు ఎటువెళ్లాలో తోచనిపరిస్థితి. ఈనేపథ్యంలో ఐక్యరాజ్యసమితి దమనకాండకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను మానవహక్కుల పరంగా బ్లాక్ లిస్ట్‌లో చేర్చడం కొంత ఉపశమనం కలిగించింది. చిన్నపిల్లలు, సామాన్య పౌరులపై కాల్పులు జరపకూడదన్నది యుద్ధనీతి. అంతర్జాతీయ మౌలిక సూత్రాలను ఉల్లంఘించి ఇజ్రాయిల్ దాడులకు తెగబడుతోందని సమితి ఇప్పుడు ఇజ్రాయిల్‌ను బ్లాక్‌లిస్ట్ లోకి చేర్చడం జరిగింది. అయితే ఈపరిణామంతో ఇజ్రాయిల్ మరింత ఆవేశకావేశాలకులోనై దాడులను ఉధృతం చేయవచ్చు. ఇప్పటికే ఆ దేశప్రధాని ఐక్యరాజ్య సమితి నిర్ణయాన్నితీవ్రంగా వ్యతిరేకించారు. చిన్నారులపై సాయుధ చర్యలు వివాదం కింద ఇజ్రాయిల్‌ను మానవ హక్కుల ఉల్లంఘన కింద బ్లాక్‌లిస్ట్‌లో చేర్చింది. హమాస్ ప్రకటించిన అవాస్తవాలను పరిగణనలోనికి తీసుకుని ఇజ్రాయిల్‌ను బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చడం సమితి చరిత్రలోనే మాయని మచ్చ అంటూ ఆదేశ పాలకులు మండిపడుతున్నారు. తమ దేశసైన్యం ప్రపంచంలోనే అత్యుత్తమ నైతిక విలువలు పాటించే సైన్యం అని చెప్పుకొచ్చింది. తమ దేశాన్ని ఇలా బ్లాక్‌లిస్ట్‌లో చేర్చడం అనైతికమని, సిగ్గుచేటు అని ఆ దేశం తమ రాయబారిద్వారా సమితికి తమ వాదన వినిపించింది. అయితే యుద్ధంచేయడం భౌగోళిక సరిహద్దులను అతిక్రమించి చొచ్చుకుపోవడం ఒకదేశంపై మరోదేశం దాడిచేసి ఆభూభాగాన్ని ఆక్రమించుకోవడం అంతర్జాతీయ నిబంధనలు, సిద్ధాంతాలకు లోబడి ఉన్నాయా? చిన్నారులు, సామాన్యులపై దమనకాండ నిర్వహిస్తే అది యుద్ధతంత్రం కిందకు వస్తుందాలేక యుద్ధనేరం కిందకు వస్తుందా? అన్న ప్రశ్నలకు ఇజ్రాయిల్‌వద్ద సమాధానాలు లేవు. ఇప్పటికే ఇజ్రాయిల్‌ను యుద్ధనేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుసమన్లు జారీచేసింది. ఈ సమన్లను పట్టించుకోని ఇజ్రాయిల్‌పై తాజాగాసమితి నిర్ణయం ఎలాంటిప్రభావం చూపిస్తుందనేందుకు ఇజ్రాయిల్ వాదనకూడా వేరుగాఉంది. సమితి తీసుకున్న ఈనిర్ణయం వల్ల హమాస్ తమ దేశంలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుందని ఈ పరిణామానికి కేవలం సమితి సెక్రటరీజనరల్ ఒక్కరే బాధ్యులవుతారని ఘాటుగా స్పందించింది. పాలస్తీనాలోని గాజాస్ట్రిప్ గత ఏడునెలలుగా యుద్ధపరిస్థితులుఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. హమాస్ దాడులకు ప్రతీకారంగా జరిపిన దాడుల్లో 15వేలమందికిపైగా మైనర్లు హతులయ్యారు. గాజాలోకి వచ్చే ప్రపంచ మానవతా సాయం అంతటిని నిలిపివేసింది. రక్షితమంచినీరు, ఆహారం, మందులు, ఇంధనం వంటివి అన్నింటినీ బ్లాక్ చేయడంతో గాజా ప్రజానీకం గజగజలాడిపోయింది. ప్రతి ఐదుగురిలో నలుగురు చిన్నారులు రోజులో ఒక్కపూట కూడాతినలేని పరిస్థితులున్నట్లు అంతర్జాతీయ సంస్థలు సైతంఘోషించాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇజ్రాయిల్‌చేస్తున్నదాడుల వల్ల 20కిపైగా వివాదాస్పద జోన్లలో లెక్కలేనంత మంది చిన్నారులు చనిపోయారని సమితి గుర్తించింది. అయితే ఇజ్రాయిల్‌తోపాటు సమస్యకు మూలకారణమైన హమాస్‌ను కూడా ఐక్యరాజ్యసమితి ఈజాబితాలో ఎందుకు చేర్చలేదన్నది ఇజ్రాయిల్ మిత్రదేశాలవాదన. ప్రపంచదేశాల నుంచి వస్తున్న సూచనలను పరికిస్తే అటు హమాస్, ఇటు ఇజ్రాయిల్ రెండింటినీ కూడా బ్లాక్‌లిస్ట్‌లో చేరిస్తేనేసమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని చెపుతున్నాయి మరోపక్క అగ్రరాజ్యాలు చేస్తున్న శాంతిచర్చలు, యుద్ధ విరమణ ప్రతిపాదనలు ఇప్పటికీ కొలిక్కిరాకపోయినా ఇజ్రాయిల్ కనీసం పాలస్తీనా చిన్నారులపై దాష్టీకాన్ని ముగిస్తే ప్రపంచ దేశాలు హర్షిస్తాయి. పాలస్తీనాను ప్రత్యేక దేశంగాగుర్తించాలన్న కసరత్తుల నుంచే అసలు ఈ వివాదం పుట్టుకువచ్చింది. ఇటీవలే స్పెయిన్, నార్వే, ఐర్లాండ్ దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ ప్రత్యేకహోదాను తొలినుంచి ఇజ్రాయిల్ వ్యతిరేకిస్తూ వస్తోంది. ఇప్పుడు కూడా ఈ మూడుదేశాలు ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు చేసిన ప్రకటనపై ఘాటుగా స్పందించింది. పాలస్తీనాకు ప్రత్యేక దేశంగా గుర్తింపు ఇస్తే ఎప్పటికైనా ఇజ్రాయిల్‌కు ముప్పుగా మారుతుందన్నది ఆదేశంవాదన. ఇలా ఈరెండుదేశాలు శాంతిచర్చలను పక్కనపెట్టి ఎవరికివారు ఒకరిపైఒకరు దాడులకు తెగబడుతున్నాయి. అంతర్జాతీయ సమాజంఈరెండుదేశాల మధ్యకొనసాగుతున్న హింసాకాండను కట్టడిచేయకపోతే భవిష్యత్తులో మరిన్నిదేశాలకు ఇలాంటి ప్రమాదమే ఎదురవుతుంది.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే జీవితంలో ప్రతి క్షణానికి విలువ ఉంటుంది.



జెరిమిటేలర్

# ప్రజావాక్కు



### ప్రయాణాల్లో రాయితీ కల్పించాలి

మెజార్టీ ఉన్నది కదాఅని ప్రజల సంక్షేమం పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో అధికారం చెలాయించవచ్చునని అనుకునే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఈ లోక్‌సభ ఎన్నికలు ఒక గుణపాఠం వంటివి ప్రజలకు కనీస సౌకర్యాలు, వయస్సు ఇతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కల్పించకపోతే ఇలాంటిపరిస్థితి ముమ్ముందు కూడా పునరావృతం అవుతుంది. ముఖ్యంగా వయోధికులకు 2019 వరకు రైల్వే ప్రయాణంలో రాయితీ ఉండేది కరోనా పేరుతో మరో పేరుతో మోడీ ప్రభుత్వం దీనిని మొత్తం తొలగించినారు. ఈ రాయితీతో వృద్ధాప్యంలో దేశంలోని వివిధ ప్రదేశాలను సందర్శించడానికి దూరంగా ఉన్న తమపిల్లలను చూడటానికి రైలులో ప్రయాణించుటకు ఉపయోగపడేది. రాయితీలు కలిగి ఉన్నామని వయోధికులకు రైళ్లలోతరచుగా ప్రయాణించుటకు చాలాకష్టంగా ఉంటుంది. కనుక అన్ని రవాణారంగాల్లో కూడా వయోధికులకు రాయితీ కల్పించాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### సంక్షేమం అభివృద్ధిపై దృష్టిపెట్టండి

నాయకులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకుకృషిచేయాలి. ప్రజలకు కావలసినవిముఖ్యంగా ఉపాధి, తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు ముందుగా పరిస్థితులను అవగాహనచేసుకొని ప్రజలమౌలిక అవసరాలు తీర్చేందుకు నడుం కట్టాలి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచీ ప్రజలు మౌలిక సౌకర్యాలు గురించి అడుగుతూనే ఉన్నారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుంది. నిరుద్యోగ సమస్యతో పాటుప్రధానమైనప్రజావసరాలపై దృష్టికేంద్రీకరించాలి. గత ప్రభుత్వంలో ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరలను దించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

- తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### సంక్షేమ హాస్టల్‌లో వసతులు కల్పించాలి

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బిసివికలాంగుల సంక్షేమ హాస్టళ్లలో విద్యఅభివృద్ధి కోసంవారికి వసతి కల్పించడం కోసం ప్రతి హాస్టల్‌లో తగిన వసతులు కల్పించాలి. ప్రతి హాస్ట ప్రతిహాస్టల్‌లో ఉదయం సాయంత్రం విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు ప్రారంభించాలి.

-కె.నాగరాజు, కర్నూలు

### తక్కువ ధరకు సప్లయి చేయాలి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధ బీభత్సంలోను ఒక మానవీయ పని జరిగింది. అదే నల్లసముద్రంమీదుగా 72 అభివృద్ధిచెందుతున్న దేశాలకు తిండి గింజలు అందించే పని. ఇది ఐక్యరాజ్యసమితి ప్రోత్సాహంతో టర్కీ మధ్యవర్తిత్వంతో జరిగిన మానవీయ సహాయంఇది. ఇందుకు ఉక్రెయిన్ ఒక కారణంకావొచ్చు. ఎందుకంటే ఉక్రెయిన్ ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే 1/5వ వంతు జొన్నలు 1/5వ గోధుమలు నూనె గింజలను ఉత్పత్తి చేస్తుంది. ఎందుకంటే తమ మొత్తం భూభాగంలో 80 శాతం నల్లరేగటి భూములను కలిగి ఉండి పంటలు పండించడానికి అనువుగా ఉంది. కావున ఆఫ్రికా ఖండ దేశాలు తన తిండి గింజల కోసం ఎక్కువగా ఉక్రెయిన్‌పైనే ఆధారపడేవి అంత ఎక్కువ నాణ్యమైన పంటలు అది పండించేది కాబట్టి రష్యా ఒక సంవత్సరం పాటు ఈఒప్పందంలో ఉండి కావాలని బయటికి వచ్చి మేము తక్కువధరకు సప్లై చేస్తాం అని చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ్

### రసాయనాలు మితిమీరితే ముప్పు!

దేశంలోనే అత్యధికంగా పెస్టిసైడ్స్‌ను వినియోగిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణనాలుగో స్థానంలో ఉండటం పట్ల పర్యావరణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు క్రిమిసంహారకాలను మితిమీరిన స్థాయిలో ఉపయోగిస్తున్నారని వారు చెప్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాగు విస్తీర్ణం ఊహించని స్థాయిలో గణనీయంగా పెరిగినట్టు స్పష్టమవుతోంది. అయితే ఫార్మర్స్ ఎవరి సలహాలు పాటించకుండా పంట పొలాలకు మందులు కొడుతున్నారు. సహజసిద్ధంగా లభించే ఎరువులను వినియోగించకుండా రసాయనాల వైపే మొగ్గు చూపుతున్నట్టు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

–కె.బాపురావు, హైదరాబాద్

### ప్రాణాలు తీస్తున్న ప్లేజోన్లు

ప్రాణంపోయాల్సిన ఆస్పత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిది మంది చిన్నారులు సహా 28మంది బూడిద కుప్పగామారడం, డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం బాధాకరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆస్పత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు ఘటనలు యావత్ దేశాన్ని కలచివేశాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఒత్తిడి లేని చదువులు కావాలి

**పిల్లల మానసిక పరిపక్వత ఆధారంగా విద్యనందించే సంస్కృతి ప్రతి పాఠ శాలలో కొనసాగాలి. ఆధునిక కాలమాన పరిస్థితులకు అను గుణంగా రూపుదిద్దుకున్న శాస్త్రీయ కరికులాన్ని నేడు పిల్లల కు అందించవలసిన అవసరం ఉంది. విద్య అనేది విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలి. పిల్లలకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యలో ఉన్నబోధనా పద్ధతు లను అవలంభిస్తూ విద్యాసామర్థ్యాలను సాధించాల్సిన అవ సరం ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విద్యారంగ నిపుణులు సూచించిన శాస్త్రీయ కరికులంతో కూడుకున్న ప్రభుత్వ పుస్తకాలను వినియోగిస్తూ ప్రైవేట్ పాఠ్యపుస్తకాలను నిషేధించాలి. అప్పుడు విద్యార్థులపై ఒత్తిడిని తగ్గి సృజనాత్మకతతో కూడుకున్న విద్యా విధానానికి బాటలు పడతాయి.**

**పిన్నింటి బాలాజీ రావు**

నేడు విద్యార్థి పరిసరాలలో మమేకమైన జ్ఞానానికి దూరమై మార్కుల మోజులో పట్టి బట్టీ చదువులను ఆశ్రయిస్తున్నాడు. ప్రస్తుత విద్యా విధానం ప్రాథమికస్థాయి నుండే విద్యార్థులకు పోటీ ప్రపంచాన్ని అలవాటు చేయాలనే తపనతో ఎక్కువ శాతం విద్యాసంస్థలు పిల్లలను ఆట, పాటలకు కూడా తీరిక లేకుండా చేస్తూ విద్యార్థులకు ఒత్తిడి పెంచే విధంగా రూపుదిద్దుకుంది. ఈ ఒత్తిడితో కూడిన విద్య వల్ల ఆశించిన మార్కులు వస్తున్నాయనే భ్రమలో ఉన్నారే గాని ఆ మార్కులు విద్యార్థుల ఆలోచన విధానాన్ని మెరుగుపరిచేలా చేయలేవని గమనించే స్థితిలో చదువు అర్థం కానప్పుడు బట్టీసాధనం అవుతుంది. ఇంగ్లీషు మీడియం బడుల్లో భాష మీద పట్టురాకమునుపే ఆ భాషలో చదువుచెప్పటం వల్ల అర్థంకాదు. అర్థంకాని చదువుతో మార్కులు తెచ్చుకోవాలిఅంటే పిల్లలకు బట్టీనేదారి. అర్థం చేసుకుని చదివితే అరగంటలో అయ్యే పాఠానికి బట్టీపెట్టడం కోసం కొన్ని గంటలు కుస్తీపడాలి. పైగా బట్టీ పెట్టింది ఎక్కువ కాలం గుర్తుండదు కనుక మళ్లీ దాన్ని తిరగతోడుతూ ఉండాలి. ఇందువల్ల చదువుకోసం మామూలుగా వెచ్చించాల్సిన సమయం కంటే అదనపు సమయం కావాలి. బట్టి చదువు వల్ల బుద్ధి వికాసానికి, వ్యక్తిత్వ ఎదుగుదలకు ఉపయోగపడే చదునేతర కార్యక్రమాలకు కోత పడుతుంది. ఇందువల్ల పరిస్థితులకు తగ్గట్టు సర్దుకుపోయే నైపుణ్యాలు ఈతరం పిల్లల్లో పెంపొందడం లేదు. అవి కొంత మందిలో పెంపొందించినా బడితో సంబంధం లేకుండా వారి తల్లిదండ్రులు తీసుకున్న అదనపు జాగ్రత్తల వల్ల అయి ఉంటుంది. మార్కులతో సంబంధం లేని ఇలాంటి నైపుణ్యాలను నేర్పే తీరికా, అవసరమూ ప్రస్తుత బడులకు లేదు. మార్కులు వస్తున్నాయాలేదా అన్నదే వారికి గీటురాయి. బిడ్డలు ఎదిగాక, జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న ప్రతికూల పరిస్థితుల్ని కూడా ఎదుర్కొనేచేవలేని వారుగా, సామాజిక చైతన్యం లేనివారుగా తయారు అవుతున్నారు. అందుకనే పాతికేళ్లకు మునుపు కనీ వినీ ఎరగని, చదువు ఒత్తిడి అనే గుదిబండ ఇప్పుడు పిల్లల మెడలో వేలాడుతోంది. విద్య వంటి అనేక విషయాల్లో బ్రిటిష్ వారి విధానాలనే ఇప్పటికీ అవలంబిస్తున్నాం. గుమస్తా గిరికి అవసరం వచ్చే చదివే నేర్చుకుంటున్నాం. వీటికి తోడు ఇప్పటి జీవనానికి దూరంగా, మామూలు జీవితానికి సంబంధం లేని పాఠాలు, బయటికి వచ్చాక తరగతి గదిలో నేర్చుకున్నది నిజ జీవితంలో ఎక్కడ ఉపయోగపడ్తుందో తెలియక ఎంతోమంది విద్యార్థులు అయోమయానికి గురి అవుతున్నారు. ఫ్యూచర్‌లో ఏమవ్వాలి అని ఆలోచించుకునే స్వేచ్ఛ తల్లిదండ్రులు ఇవ్వడం లేదు. విద్యాసంస్థలు ఆ చిన్నపాటి కలల్ని వీక్లీ టెస్ట్‌లు, స్పెషల్ క్లాసులు అంటూ చంపేస్తున్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను పరిగణనలోకి తీసుకోకుండా విషయజ్ఞానాన్ని పిల్లలపై రుద్దడం జరుగుతుంది. నేటి విద్యాసంస్థలు బట్టీ చదువు



లతో ర్యాంకులను, మార్కులను చూపెడుతూ సమాజాన్ని మెప్పించే సంస్కృతినీ పెంచి పోషిస్తున్నారు. ప్రతి యేడాది వందల సంఖ్యలో విద్యార్థులు మార్కుల టెన్షన్‌తో ఇంట్లో, కాలేజ్ ప్రెజర్‌తో మానసికంగా ఒత్తిడికి లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ విద్యార్థుల బలవంతపు చావులు ఆపాలంటే మార్పురావాల్సింది విద్యార్థుల్లో మాత్రమే కాదు. లక్షల మొత్తం ఫీజులు దొబ్బేసి విద్యార్థులను గంటలకు గంటలు క్లాస్ రూమ్స్‌లో ఉంచేసి వారి బుర్ర టెక్స్ట్ బుక్స్ తప్ప మరో విషయం గురించి ఆలోచింపనివ్వని విద్యాసంస్థల్లో మార్పు రావాలి. ఎక్కువ మార్కులు రావాలని తమ బిడ్డలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్న తల్లిదండ్రుల్లోమార్పు రావాలి. ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్న యువజనుల్లో మార్పురావాలి. మార్కులతో విద్యార్థిని అంచనా వేసే పరీక్షా విధానంలో మార్పురావాలి. ప్రభుత్వ కరికులంలో మార్పు రావాలి. తగినంత నిద్ర విశ్రాంతి కూడా లేకుండా గంటల తరబడి చదివితే ఆరోగ్యం పాడై తగిన నిద్ర లేకపోవడం వలన బుర్ర మొద్దుబారి చదివిన విషయాలు గుర్తురాక చివరికి చదివినా ప్రయోజనం కూడా దక్కకుండాపోయే ప్రమాదం ఉంది. విద్యార్థులు పెరిగే కొద్దీ వాళ్లు నేర్చుకోవలసిన విజ్ఞాన, నైపుణ్య విధానాలను కూడా విద్యావేత్తలు క్రోడీకరించారు. అంటే చిన్నప్పుడు సరళమైన విధంగా పెరిగే కొద్దీ క్లిష్టమైన విధంగా నేర్చుకోవాలి. చదువు ముగిసే సమయానికి సంక్లిష్టమైన విషయాలను అర్థం చేసుకోవడమేకాక అంతకంటే క్లిష్టమైనవి రూపొందించాల్సిన బాధ్యత కూడా ఎప్పటికప్పుడు విద్యార్థుల మీద ఉంటుంది. ఉదాహరణకు వేదకాలంలోనే పిల్లలు ఒక చదువుకునే విషయాన్ని 25 శాతం ఉపాధ్యాయుడి ( తల్లిదండ్రులు కూడా కావొచ్చు) ద్వారా, 25 శాతం ఇతర పిల్లలతో చర్చించడం ద్వారా, 25 శాతం సొంతంగా, చివరి 25 శాతం ఉత్తరోత్తర కాలంలో (లోతుగా ఆలోచించడం, అనుభవాలు, పరిశోధనల ద్వారా) నేర్చుకుంటారని ప్రమాణీకరించారు. ఇప్పుడు మొత్తం విషయాన్ని (100శాతం)స్కూల్లో టీచరు ద్వారానే నేర్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఎంత అసమంజసమో వేరే చెప్పక్కర్లేదు. ఆధునిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం పిల్లలు వివిధ పద్ధతుల్లో నేర్చుకుంటారు. కొంత మాటల ద్వారా, మరికొంత బొమ్మల ద్వారా (చిత్రాలు, గ్రాఫులు వీడియోలు) కొంత సమాచారం ద్వారా మరికొంత ఆలోచన ద్వారా, కొంత వెంటనే, మరికొంత నిదానంగా, ఇలా వివిధ రకాలుగా. కాబట్టి చదువునేర్పే ఇవన్నీ ఉన్నప్పుడే నేర్చుకోవడం సంపూర్ణమవుతుంది. పిల్లల మానసిక పరిపక్వత ఆధారంగా విద్యనందించే సంస్కృతి ప్రతి పాఠశాలలో కొనసాగాలి. ఆధునిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దుకున్న శాస్త్రీయ కరికులాన్ని నేడు పిల్లలకు అందించవలసిన అవసరం ఉంది. విద్య అనేది విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలి. పిల్లలకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యలో ఉన్నబోధనా పద్ధతులను అవలంభిస్తూ విద్యాసామర్థ్యాలను సాధించాల్సిన అవసరం ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విద్యారంగ నిపుణులు సూచించిన శాస్త్రీయ కరికులంతో కూడుకున్న ప్రభుత్వ పుస్తకాలను వినియోగిస్తూ ప్రైవేట్ పాఠ్యపుస్తకాలను నిషేధించాలి. అప్పుడు విద్యార్థులపై ఒత్తిడిని తగ్గి సృజనాత్మకతతో కూడుకున్న విద్యా విధానానికి బాటలు పడతాయి. ●

# పేదరికానికి అడ్డుకట్టలో పాలకుల వైఫల్యాలు


**ఎస్.రామ కిష్టయ్య**

హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహ వసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లుకాదు. వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ ఆ గడువు పూర్తయ్యేనాటికి కూడా ప్రపంచజనాభాలో ఆరుశాతం మంది అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువనే ఉంటారని2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధికార్యక్రమాలు ప్రయోజనాలు పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడంలేదు. కొందరి గుప్పిట్లోనే సంపద, దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం పేరిట ప్రపంచబ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం18యేళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనుకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం. వయసు లింగం, వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్లమంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగావేదిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమికొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి వెలివేతల నుంచి బాధా సర్పదుష్టులనూ విముక్తికలిగించి అందరి భాగస్వామ్యంలో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపడుతున్నారు. సర్వత్రాపెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం నీతి ఆయోగ్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగపండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులుదుర్భరం. విద్య, వైద్యం, ఇతరసేవలూ సరిగ్గా అందడంలేదు. స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతిపౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలోఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీసఆదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అలాగే పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతోముఖ్యం. ●

# మహిళా సాధికారత లింగసమానత్వంతోనే సాధ్యం

**దుంగ జయరామ్**

రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పురుషులతో పాటు స్త్రీలకు సమాన అవకాశాలు ఉన్నప్పుడు మరింత సాధికారిత కలిగి ఉంటారని చెప్పవచ్చు. మహిళలు తమ సొంత జీవితాలపై అధికారాన్ని, నియంత్రణ పొందే వ్యూహాత్మక ఎంపికలు చేసే సామర్థ్యాన్ని పొందితే సాధికారితకు దగ్గరవుతారు. మహిళా సాధికారత, లింగ సమానత్వం ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. మహిళా సాధికారత కోసం లింగ సమానత్వాన్ని సాధించాలి. అదే సమయంలో లింగ సమానత్వంకోసం మహిళల సాధికారత అవసరం. అందువలన ఈ రెండింటినీ వేర్వేరుగా చూడలేదు. మనదేశ జనాభాలో 50శాతం మహిళలున్నారు. మహిళా సాధికారత ప్రాముఖ్యత సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలకు విస్తరించింది. మొత్తం మీద, దేశం సమగ్ర అభివృద్ధికి, పురోగతికి లింగ సమానత్వం మహిళా సాధికారతను ప్రోత్సహించడం చాలా ముఖ్యం. జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2023 ప్రకారంలింగ సమానత్వంలో మనదేశం 146 దేశాలలో 127వ స్థానంలో ఉంది. దేశంలో కేవలం 14.94 శాతం మహిళలు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. భారత ఎన్నికల సంఘం అధికారిక డేటా ప్రకారం డిసెంబర్ 2023 నాటికి దేశం మొత్తం మీద రాష్ట్రాల శాసనసభలలో మొత్తం సగటు మహిళా ప్రాతినిధ్యం కేవలం 13.9శాతం మాత్రమే. ఏప్రిల్ 2023 నుండి పంచాయతీకి ఎన్నికైన ప్రతినిధులలో దాదాపు46.94శాతంమంది మహిళలున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఐదు ప్రకారం లింగనిష్పత్తి వెయ్యి మంది పురుషులకు 1020 మంది స్త్రీలున్నారు. 15 నుండి 49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 18.7 శాతం తక్కువ బరువుతోను, 21.2 శాతం మహిళలు ఎత్తుకు తగిన బరువు లేమితో ఉన్నారు. 53 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పురుషుల అక్షరాస్యత 84.7శాతంతో పోలిస్తే స్త్రీలలో 70.3 శాతం ఉంది. 20 నుండి 24 సంవత్సరాల వయస్సుగల స్త్రీలలో 23.3 శాతం మందికి 18 సంవత్సరాల కంటే ముందే వివాహం అయింది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల బులెటిన్ ప్రకారం 2018–20 కాలానికి ప్రతి లక్ష సజీవ జననాలకు ప్రసూతి మరణాల రేటు 97గా ఉంది. అంతర్జాతీయ సంస్థ ప్రకారం 81.8 శాతం మహిళల ఉపాధి అనధికారిక ఆర్థిక వ్యవస్థలో కేంద్రీకృతమైఉంది. భారత దేశంలోని చాలా మంది మహిళా కార్మికులు అధిక వేతనంతో కూడిన ఉద్యోగాల్లోకి రాలేకపోతున్నారని ఈ నివేదిక తెలిపింది. ప్రాచీన భారతదేశంలో మహిళలు అన్ని విభాగాలలో పురుషులతో సమాన హోదా అనుభవించారు. మహిళా సమూహాలన్నీ ఒక్కటిగా కలిసి మథుర అత్యాచార కేసును జాతీయ స్థాయిలోనే మొట్టమొదటి అంశంగా ముందుకు తెచ్చాయి.




మథుర పోలీసు స్టేషన్‌లో బాలికపై అత్యాచారం చేసిన పోలీసులను ముద్దాయిలుగా నిలబెట్టడంలో విస్తృతమైన నిరసనోద్యమాలను 1979–80 సంవత్సరాలలో చేపట్టారు. ఈ నిరసనలు జాతీయ స్థాయిలో బహుళవ్యాప్తి చెందాయి. దీనితో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఇది నేర విచారణ స్మృతి, భారత శిక్షాస్మృతిలో గల సాక్ష్య చట్టానికి సవరణలు చేయడానికి దారితీసింది. నేటి భారతీయ మహిళలు విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతీ, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాల్లో పాల్గొంటున్నారు. సుమారు పదిహేనేళ్ల పాటు భారతదేశపు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ప్రపంచంలో ప్రధాన మంత్రిగా ఎక్కువ కాలం పనిచేసిన మహిళగా ప్రసిద్ధి పొందారు. మహిళలు దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ సభాపతి, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను అలంకరించారు. ప్రస్తుత రాష్ట్రపతి ఒక మహిళ కావడం దేశానికి ఎంతో గర్వకారణమని చెప్పొచ్చు. దేశంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత పొందడానికి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రాజకీయ అంశాలతో కూడిన సవాళ్లు ఉన్నాయి. చట్ట సభలలో మహిళలకు అవకాశం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ ఆచరణ కావడం లేదు. కొన్ని ప్రాంతాలలో మహిళలు రాజకీయ పదవులలో ఉన్నప్పటికీ వాళ్ల భర్తలే ప్రతినిధులుగా అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఇది బహిరంగ రహస్యమే. గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలకు సామాజిక సాంస్కృతిక నిబంధనలతో వివక్షత ఉంది. మహిళలు ఇంటి పనులకే పరిమితం అవుతున్నారు. ఆర్థిక బాధ్యతలు, బయటపని మగవారికి మాత్రమే పరిగణించబడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల అక్షరాస్యత రేటు తక్కువగానే ఉంది. గృహ హింస, అత్యాచారం, మహిళా అక్రమ రవాణా, బలవంతపు వ్యభిచారం, పరువు హత్యలు, కార్యాలయంలో లైంగిక వేధింపులు మొదలైనవి సవాళ్లుగానే నిలుస్తాయి. ఆర్థిక రంగంలో కూడా మహిళలు పక్షపాతానికి, వివక్షతకు గురవుతున్నారు. ఉపాధి కల్పించేవారు పిల్లల పెంపకం, ఇతర గృహ బాధ్యతల కారణంగా మహిళలపై తక్కువ విశ్వసనీయత కలిగి ఉన్నారు. కొన్ని ప్రైవేట్ సంస్థలలో గ్లాస్ సీలింగ్ ఎఫెక్ట్ ఉంది. అంటే పదోన్నోతులలో స్త్రీలను కావాలనే వెనుకకు నెట్టుతున్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15(1), 15(3), 16, 21, 23 మహిళా సాధికారతకు మద్దతు ఇస్తున్నాయి. ఇంకా రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలి. తక్షణమే ఈ చట్టాన్ని అమల్లోకి తేవాలి. మహిళలకు బదులుగా వాళ్ల భర్తలు అధికార దుర్వినియోగాన్ని ఆపాలి. దీనికోసం మహిళలే ముందుకు రావాలి. విద్యతో మహిళా సాధికారత పెరుగుతుంది. అందువలన మహిళలకు విద్యావకాశాల ప్రాప్యతను పెంచాలి. ఇప్పటికే ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంద్వారా లింగ ఆధారిత హింసను తగ్గించవచ్చు. మహిళలకు మార్కెట్ నైపుణ్యాలను అందించాలి. మహిళా సాధికారత దేశం సమగ్ర అభివృద్ధికి అవసరం. విక్షిత్ భారత్ 2047వైపు అడుగులు వేస్తున్నప్పుడు ప్రతీ స్త్రీ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న సమాజాన్ని పెంపొందించడంలో ప్రభుత్వం, పౌర సంఘాలు, వ్యక్తులు, తమ సమిష్టి కృషిని అందించాలి. ●



# విజేతలకు బహుమతుల ప్రధానం



**అమలాపురం,జూన్9,ప్రభాతవార్త**
రోటరీ యువజన వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన పోటీల లో విజేతలకు బహుమతి ప్రధాన జరిగింది.ఆరు అంశాల్లో 4 విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.సుమారు 96 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఈ బహుమతులు లభించాయి.విజేతలకు సత్కారంతోపాటు గురువుల కూడా సమచితంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ యువజన వారోత్సవముల చైర్మన్ ఆకొండి పవన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథి గా రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ వరద మల్లిబాబు,మరో పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ కంకటాల వెంకటేశ్వర రావు, ఆత్కూరి గిరి పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి
# ఘోర అవమానం





**కె.గంగవరం,జూన్9(ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం ఎర్రపోతవరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం జరిగింది.భారత రాజ్యాంగ రచయిత అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి ఎరుపు రంగు అక్షరాలతో అంబేద్కర్ దళిత కులాన్ని పిల్లి రాంబాబు అనే వ్యక్తిని ఉద్దేశించి ఉత్తరం రాసి విగ్రహం ఎడమ చేతికి తగిలించి గుర్తు తెలియని దుండగులు ఘోరంగా అవమానించారు. ఇంతటి దురాఘాతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానానికి నిరసనగా దళిత నాయకులు రవ్వ భూషణం నిరసన తెలియజేశారు.గుర్తుతెలియని వ్యక్తులు చేసిన ఘాతుకంపై రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ స్పందించారు.మహనీయుడు మేధావి రాజ్యాంగ రచయిత అంబేద్కర్ విగ్రహానికి ఇంతటి ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించిన వారు ఎంతటివారైనా విడిచి పెట్టేది లేదని తీవ్రంగా ఖండించారు.ఈ అఘాయిత్యానికి పాల్పడిన దుండగులు ఏ రాజకీయ పార్టీ వారైనా,ఏ కులస్తులైనా వదిలే ప్రసక్తే లేదని ఆయన వ్యాఖ్యానించారు.అతి త్వరలో నిందితులను పట్టుకుని న్యాయ విచారణ జరిపించి తగిన శిక్ష పడేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.దళిత సోదరులు సమన్వయం పాటించాలని ఎవరు ఉద్వేగానికి లోను కావద్దని మరొక్కసారి ఇలాంటి దుర్ఘటనలు రామచంద్రపురం నియోజకవర్గంలో పునరావృతం కాకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్,ఆదేశాల మేరకు డి.ఎస్.పి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్,క్లూటీం ఘటన స్థలానికి చేరుకొని తగిన ఆధారాలు సేకరించారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.దొరరాజు,పామర్రు ఎస్.ఐ ఎస్.కె.జానీబాషా సమక్షంలో అందిన రిపోర్ట్ ప్రకారం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.వివిధ రకాలైన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఎవరు ఈ దుర్ఘటనకు పాల్పడింది అనే విషయమై సిబ్బందిని మూడు టీములుగా ఏర్పాటు చేసి,నిందితుల జాడలు కోసం వివరాలు సేకరిస్తున్నారు.అదే విధంగా నిందితులను సాధ్యమైనంత త్వరలో పట్టుకుంటాం.ప్రజలు ఆందోళన చెందవద్దు చట్ట ప్రకారం ముద్దాయిలు ఎంతటి వారైనా ఎవరిని ఉపేక్షించేది లేదని నిందితులను కఠినంగా శిక్షిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.దొరరాజు తెలిపారు.

## పేదల బియ్యం
# అక్రమ రవాణా..
## విజిలెన్స్ దాడులు... 480 బస్తాలు సీజ్..



**కోనసీమ బ్యూరో (ఆలమూరు)జూన్ 9, ప్రభాతవార్త**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలో జొన్నాడ నుండి ఆలమూరు రోడ్డులో అశోక్ లేలాండ్ లారీ లో పి.డి.ఎస్(రేషన్ బియ్యం)తో అక్రమ రవాణా చేస్తున్నారు. సమాచారం అందుకున్న విజిలెన్స్ రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులు వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ లారి లో 480 బస్తాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు .సుమారు 23,500 కేజీల పి.డి.ఎస్ బియ్యం గా గుర్తించారు. ఈ పి.డి.ఎస్ బియ్యన్ని కాకినాడ జిల్లా జగన్నాధపురంకు చెందిన ఎస్ నరసింహమూర్తి లారీలో శృంగవృక్షం, పాలకోడేరు మండలం, భీమవరం కు చెందిన కనక దుర్గా ట్రడర్స్ నుండి లవన్ ఇంటర్నేషనల్ కాకినాడ కు రవాణా చేస్తున్నారు.ఈ పి.డి.ఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారని అధికారులు చెప్పారు. రూ 18,69,250/-లు విలువ గల 23,500 కేజీల పి.డి.ఎస్(రేషన్ బియ్యం)ను లారీ నీ సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేశారు. 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు. రవాణా చేస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కు పోలీసు స్టేషన్ కు సిఫార్సు చేశారు. రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే ఆయా వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు జగన్నాధరెడ్డి, వలి, కిషోర్, సి.ఎస్.డి.టి అలీషా రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## జేఇఇ అడ్వాన్స్ డ్ ఫలితాలలో
# తిరుమల విద్యార్థులు ప్రభంజనం
### తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 9 (ప్రభాతవార్త):**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జేఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరులోని తమ తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు 385 మంది ర్యాంకులు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.వివిధ క్యాటగిరిలలో జాతీయస్థాయిలో తమ విద్యార్థులు జి ఎన్ వెంకట దుర్గా సాయి 53వ ర్యాంకు, కె సాకేత్ ప్రవీణ్ 92వ ర్యాంకు, జి.సత్యనారాయణ 114వ ర్యాంకు, బి హేమంత్ 123వ ర్యాంకు, ఎన్ నిశాంత్ 126 వ ర్యాంకు, ఆర్ పవిత్ర 129 వ ర్యాంకు, ఎం వినేష్ కుమార్ 133వ ర్యాంకు,యమమ్ జి వెంకట మహేష్ 136 ర్యాంకు,ఎం చరణ్ శ్రీ తేజ 157 వ ర్యాంకు, ఎన్ హార్దిక్ 217 వ ర్యాంకు, జి చంద్రప్రకాష్ 225వ ర్యాంకు, ఎం శ్రీ మణికంఠ 235వ ర్యాంకు, టి ఆదిత్య 236 వరకు సిహెచ్ ధనుంజయ 256 వ ర్యాంకు,పి సాయి అమృత్ 291వ ర్యాంకు సాధించటంతో పాటుగా 342, 352, 372, 391, 407,424,427,440, 476.... ర్యాంకులు సాధించారని వెయ్యిలోపు 49 మంది, మూడు వేల లోపు 163 మంది, ఐదు వేల లోపు 256 మంది, పదివేల లోపు 334 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని 180 మంది పైన విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించగలరని తిరుమల రావు తెలిపారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ నున్న సరోజినీ దేవి,అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు ప్రిన్సిపాల్ వి శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.

# ఢిల్లీలో మోడీ ప్రమాణ స్వీకారం...



### కొత్తపేట లో బిజెపి ఉత్సవాలు

**కోనసీమ బ్యూరో జూన్ 9, ప్రభాతవార్త**
దేశ భవిష్యత్తుకు ఎన్డీఏ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పేర్కొన్నారు.
ప్రధాని నరేంద్రమోదీ ఎంపీ గా హ్యాట్రిక్ విజయం సాధించి మూడవసారి దేశ ప్రధానమంత్రి గా ఆదివారం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న మహోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట లో ఉత్సవాలు నిర్వహించారు. పాలూరి ఇంటివద్ద భారతీయ జనతా పార్టీ జండా ఎగురవేశారు కేక్ కట్ చేసారు. మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాస్, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూ రి జయ ప్రకాష్ నారాయణ, విళ్ల మారుతి ప్రసాద్,బీజేపీ మండల అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి,జనసేన నాయకులు చిక్కం శివాజీ ,శేఖర్,జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు మద్దం శెట్టి శ్రీనివాసరావు,జనసేన నాయకులు మహాదస బాబులు,చోడప నీడి భాస్కర్ రావు,విల్ల రామారావు,శ్రీఘ్ర కొలపు గోపాల కృష్ణ,యండురీ పవన్ కుమార్, తమ్మన సాయి ప్రసాద్,సలది సత్యనారాయణ, చోడప నిడీ రాంబాబు,కోటిపల్లి దామోదర్, కిరణ్ ,బల్ల రాజు ,అన్యం సత్యనారాయణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు లో పాల్గొన్నారు.

## కందుల చిట్టి బాబుకు
## ఘన సన్మానం



**గండేపల్లి జూన్ 9 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం జెడ్.రాగంపేట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు గ్రామ సర్పంచ్ టిడిపి నాయకుడు కందుల చిట్టిబాబును గ్రామ పెద్దలను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కందుల చిట్టిబాబు మాట్లాడుతూ గ్రామానికి ఎప్పుడూ అండదండగా ఉంటానని తెలిపారు. గ్రామంలోని ఎస్సీ సభ్యులు అందరికి నేను తోడుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో కంటే రాజు,కందుల గోవింద చౌదరి,శ్రీను,రాజు, సాయి,రమణ,ఎస్సి పేట యూత్ పాల్గొన్నారు.

## జేఇఇ అడ్వాన్స్ ఫలితాలలో
# ఆదిత్య చారిత్రాత్మక విజయం
### ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి








**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 9 (ప్రభాతవార్త):**
జేఇఇ అడ్వాన్స్డ్ ఫలితాలలో ఆదిత్య అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యద్భుత ర్యాంకులు సాధించి ఆదిత్య కు చారిత్రాత్మక విజయాన్ని అందిచారని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. ఏ హెచ్ సత్య నిహాంత ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 269వ ర్యాంకు జనరల్ ఈడబ్ల్యుఎస్ లో 23వ ర్యాంకు, జి రఘురామ్ సహన్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 271 వ ర్యాంకు ఓబిసి ఎన్సీఎల్ లో 32వ ర్యాంకు వంటి జాతీయస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారని తెలిపారు.అదే విధంగా వివిధ క్యాటగిరిలలో కొల్లు కీర్తి ఐశ్వర్య 68 వ ర్యాంకు,అంగడి చరణ్ ఉమేష్ 86వ ర్యాంకు,బొమ్మిడి ప్రభాత్ వెంకట సాయి 122 వ ర్యాంకు,మోటేపల్లి విశ్వక్180 వ ర్యాంకు వంటి జాతీయ స్థాయి ర్యాంకులతో ఆదిత్య అత్యుత్తమ ఫలితాలను సాధించిందన్నారు.ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్ కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో మేము సాధించిన ఈ ఫలితాలతో జాతీయస్థాయిలో ఆదిత్య మరొక్కసారి విజయపతాకం ఎగరవేసిందని అన్నారు.ఆల్ ఇండియా అన్ని క్యాటగిరీలలో 100 లోపు నలుగురు, 500 లోపు 12 మంది, 1000 లోపు 22 మంది, 5000 లోపు 82 మంది ఆదిత్య విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధించారన్నారు. ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరెక్టర్ ఎన్ లక్ష్మీరాజ్యం,ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ శృతి, డైరెక్టర్ ఎన్ సుగుణ రెడ్డి, కోఆర్డినేటర్ కె లక్ష్మీ కుమార్, ఐఐటి క్యాంపస్ ప్రిన్సిపాల్ జే మెయిన,అకాడమిక్ డైరెక్టర్ ఎస్.వి రాఘవరెడ్డి, ఎస్ పి గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణరెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎం ఫణేంద్ర, ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో కళాశాలల ప్రిన్సిపాల్ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఉత్తమ శిక్షణ అందించిన అధ్యాపక వర్గాన్ని అభినందించారు.







# 33 సంవత్సరాల కృషికి ఫలితం..

## కేంద్ర కేబినేట్‌లో నరసాపురం ఎంపి వర్మ

**ప్రభాతవార్త: నరసాపురం:** నరసాపురం పార్లమెంట్‌కు బిజెపీ అభ్యర్థిగా కూటమి కృషితో 2.90 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచిన భూపతిరాజు శ్రీనివాస వర్మకు కేంద్ర కేబినేట్‌లో చోటు దక్కింది. ఏపి రాజకీయాలలో ఇది ఊహించని మలుపు వర్మపేరు ప్రచారంలో లేకపోయినా రాజకీయ శ్రేణులు మాత్రం వర్మకు ఎంపీ టికెట్ లభించడం ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులు వర్మకు మెండుగా వుండడం చూసి ఆయనకు మంత్రి పదవి దక్కే ఛాన్స్ వుంటుందని లెక్కలు వేసారు. చివరి క్షణంలో అదే నిజమైంది. వర్మను మోడీ పిలిచి ప్రమాణ స్వీకారానికి సిద్ధంగా ఉండాలని చెప్పడంతో గోదావరి జిల్లాల నుండి వెళ్ళిన బిజెపీ కూటమి మిత్రులలో ఆనందానికి అవదులులేవు. వర్మ విద్యార్థి దశనుండి కూడా నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్నారు. 1967 ఆగష్టు 4న జన్మించిన వర్మ స్వస్థలం భీమవరం తండ్రి భూపతిరాజు సూర్యనారాయణ రాజు కూడా రాజకీయ నేపథ్యం గల వ్యక్తి. తల్లి సీత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో బిజెపీ వర్మగా ఆయన పేరుపొందారు. గత 33 సంవత్సరాల నుండి భుజానికి ఎత్తిన కాషాయి జెండాను ఏనాడు మార్చలేదు రాజకీయాలలో ఎన్నో ఒడిదుడుకులు అవకాశాలు వచ్చిన వర్మ బిజెపీని అంటిపెట్టుకునే వున్నారు. ఆ పార్టీలో అంచలంచెలగా ఎదిగారు. వృత్తిపరంగా ష్రింఫ్ ఫార్మింగ్‌లోను ట్రేడింగ్‌లో వ్యాపారవేత్త రియల్ ఎస్టేట్‌లోను, భవన నిర్మాణాలలోను వ్యాపార అనుభవంతో ముందుకు సాగారు పార్టీపరంగా 1991లో బిజెపీ జిల్లా ప్రెసిడెంట్‌గా పనిచేసారు. ఆ తర్వాత భీమవరం టౌన్ ప్రెసిడెంట్‌గా వున్నారు. 1997-1999లో జిల్లా కార్యదర్శిగా వున్నారు 1999 నుండి 2001 వరకు నరసాపురం పార్లమెంట్‌కు పార్టీకన్వెనర్‌గా పనిచేసారు 2001-2003 మధ్య బిజెపీ జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా ఉన్నారు. 2003 నుండి 2009 వరకు జిల్లా జనరల్ సెక్రటరీగా పనిచేసారు 2009లో నరసాపురం పార్లమెంట్‌కు బిజెపీ



కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

అభ్యర్థిగా పోటీచేసారు 2010-2018 మధ్య పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులుగా వున్నారు 2018-2020 మధ్య జిల్లా ఇన్‌ఛార్జ్‌గా పనిచేసారు 2020-2023 మధ్య ఏపి స్టేట్ సెక్రటిరీగా సోము వీర్రాజు నాయకత్వంలో పని చేసారు. పలు సందర్భాలలో వర్మ తనదైన కృషిని పార్టీలో చూపించారు. 1999లో సినీనటుడు కృష్ణంరాజు నరసాపురం ఎంపీగా పోటీ చేసినప్పుడు వర్మ కీలకపాత్ర పోషించారు. ఆయన రాజకీయ పదవుల్లో కౌన్సిలర్ నుండి ప్రస్థానం ప్రారంభించారు. భీమవరం మున్సిపల్ కౌన్సిలర్‌గా, ప్యానల్ ఛైర్మన్‌గా వున్నారు. భీమవరంలోని డిఎన్ఆర్ ఎడ్యూకేషన్ ఇన్‌స్టిట్యూట్‌కు కరస్పాండెంట్‌గా పనిచేసారు. బాపిరాజు ఎడ్యూకేషన్ సొసైటీకి ఛైర్మన్‌గా చేసారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపీ కార్యదర్శిగా వున్నారు. నరసాపురం పార్లమెంట్ స్థానానికి కూటమి ఒప్పందం జరిగాక హేమాహేమీలు ఎంపి స్థానంకోసం మూడు పార్టీల నుండి విఫరీతంగా కృషిచేసినా ప్రధాని మోడీ మాత్రం వర్మకే అవకాశం ఇచ్చారు. విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ భీమవరంలో జరిగినప్పుడు వర్మ ప్రధాని మోడీ దృష్టిని ఆకర్షించారు.

# కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

**అమరావతి, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగంపట్ల నిజమైన విశ్వాసం, విదేయత చూపుతానని..అంటూ ఆదివారం గుంటూరు ఎంపి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రివర్గ ప్రమాణస్వీకారం వేడుకపై కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం డాక్టర్ పెమ్మసాని స్పందిస్తూ చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత గుంటూరు పార్లమెంట్‌కు కేంద్ర మంత్రి పదవి లభించింది. ఈమేరకు డాక్టర్ పెమ్మసానిని జిల్లా ప్రజానీకం తోపాటు యావత్ టిడిపి నేతలు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.

గుంటూరు జిల్లా బుర్రిపాలెం గ్రామంలో జన్మించిన పెమ్మసాని చంద్రశేఖర్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబిబిఎస్ పూర్తిచేశారు. జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ -సినాయ్ హాస్పిటల్‌లో ఐదేళ్ల పాటు వైద్యునిగా పనిచేశారు. 48 ఏళ్ల పెమ్మ సాని యు వరల్డ్ ఎన్నారై సెల్‌లోకూడా చురు కుగా ఉన్నారు. 2020లో యుఎస్‌లో యువ పారిశ్రామికవేత్తగా పెమ్మసాని ఎర్నెస్ట్ అండ యంగ్ అవార్డును అందుకున్నారు. పెమ్మసాని ఫౌండే సన్‌ను కూడా స్థాపించారు. కాగా రెండు పర్యా యాలు ఎంపిగా గెలిచిన జయదేవ్ గల్లా స్థానంలో ఆయన గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి విజయం సాధించిన సంగతి తెలిసిందే.



# సిఎం ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

## సీఆర్డీఏ ప్రాంతంలో పర్యటించిన నీరబ్ కుమార్ ప్రసాద్



ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ, జూన్ 9, పభాతవార్త :** ఏపీ సీఎంగా ఈ నెల 12న ఎన్.చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఇందుకుగాను విజయవాడ నగర సమీప గన్నవరం ఐటి పార్కు మైదానంలో ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. గన్నవరం విమానాశ్రయంలో వివిఐపిలు తదితర ప్రముఖుల విమానాలు, హెలికాప్టర్లకు తగిన పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లుపై ఎయిర్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ప్రమాణ స్వీకారానికి హాజరయ్యే కేంద్ర, రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, తదితర వాహనాల పార్కింగ్ కు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఇతర అంశాలపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు ఈ సమావేశంలో సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకారానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర గవర్నర్ సహా పలువురు ఇతర ప్రముఖులు హాజరు కానున్నారని కావున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శులు యం.రవి చంద్ర శశి భూషణ్ కుమార్, అదనపు డిజిపి ఎస్.బాగ్చి, టిఆర్ అండ్బి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న, పౌరసరఫరాలు, ఉద్యానవన శాఖల కమీషనర్లు అరుణ్ కుమార్, శ్రీధర్ సిఆర్డఏ కమీషనర్ వివేక్ యాదవ్, ఎపి జెన్కో సిఎండి చక్రదర్ బాబు, ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, సివిల్ కార్పొరేషన్ ఎండీ వీరపాండ్యన్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డికె బాలాజీ, డిల్లీ రావు, విజయవాడ పోలీస్ కమీషనర్ పిహెచ్ డి. రామకృష్ణ డిఐజి రాజశేఖర్ బాబు, డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ రమణ, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్, ఎన్టీఆర్ జిల్లా జెసి సంపత్ కుమార్, కృష్ణా జిల్లా ఎస్పి ఎ.నయీమ్ హస్మి గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, అండ్ పిఆర్ అదనపు డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, మాజీ ఎంఎల్ సి అశోక్ బాబు తదితర ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇక సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ రాజ ధాని(సీఆర్డీఏ) ప్రాంతంలో ఈ రోజు విస్తృతంగా పర్యటించారు. గతంలో అమరావతికి ప్రధానిమోడీ శంకుస్థాపన చేసిన ఉద్దండరాయుని పాలెంలోను, ఎంఎల్ఏ, ఎంఎల్సీ, ఉన్నతాధికారులు, ఇతర ఉద్యోగుల భవన సముదాయ ప్రాంతాలను, అభివృద్ధి పనుల నిర్దేశిత ప్రదేశాలను పరిశీలించారు.

# హృదయం బాధతో నిండిపోయింది: చంద్రబాబు

**అమరావతి, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు వెలుగు, అక్షర యోధుని అంతిమ సంస్కార కార్యక్రమంలో పాల్గొన్నానని తెలుగువారి ఆత్మబంధువు రామోజీరావుకు కడసారి వీడ్కోలు పలికానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు వ్యాఖ్యానించారు. హృదయం బాధతో నిండిపోయిందని పేర్కొన్నారు. ఈనాడు ఆయన మన మధ్య లేకపోయినా.. ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తి మార్గదర్శిగా మనల్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు. ఉషాకిరణాల్లాంటి ఆయన కీర్తి అనునిత్యం అజరామరమై వెలుగుం దని చంద్రబాబు పేర్కొన్నారు.



# రామోజీరావు అంతిమయాత్రలో పాల్గొన్న లోకేష్

**అమరావతి, జూన్9, ప్రభాతవార్త ప్రతినిధి:** రామోజీరావు అంతిమయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రామోజీరావు తనకు మార్గదర్శకులు అని పేర్కొన్నారు. రైతు కుటుంబం నుంచి అధికార పార్టీలను ప్రశ్నించే స్థాయికి వచ్చిన రామోజీరావుది ఓ చరిత్ర అని అన్నారు. తన లాంటి యువతకు ఆయనస్ఫూర్తి అని పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా , ప్రజల గొంతు విన్పించే తత్వం రామోజీరావుది అని అన్నారు. ప్రజా వ్యతిరేక విధాన నిర్ణయాలు ఏ ప్రభుత్వం తీసుకున్నా రామోజీరావు సహించేవారు కాదన్నారు.

ఏ రంగంలో చేయిపెడితే ఆ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దారని అన్నారు. ప్రజ లకు అండగా ఉండి సేవ చేస్తూ, వారి జీవితల్లో మార్పు తీసుకురమ్మని రామోజీరావు తనకు నిత్య ఇచ్చే సూచనను ఎప్పటికీ మరువను అని లోకేష్ పేర్కొన్నారు. ఆయన మన మధ్య లేకపోవటం బాధాకరమని లోకేష్ వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి: వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా




మీడియాతో మాట్లాడుతున్న కెఎంఎ సుబ్‌హాన్

**విజయవాడ, జూన్ 9, పభాతవార్త:** 2024 లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయు డుకు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా శుభాకాంక్షలు తెలిపింది. పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విజయ వాడలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రాధ్య క్షులు కెఎంఎ సుబ్‌హాన్ మాట్లాడుతూ రాజ్యాంగ ప్రజాస్వామ్య సెక్యులర్ ఆకాంక్షలను నెరవేర్చాలని టిడిపి అదినేతను కోరారు. ఎన్‌డిఏ ప్రభుత్వ నిర్మాణంలో అత్యంత కీలకంగా వున్న చంద్రబాబు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను పరిపూర్తి చేస్తారని మేము ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, ప్రదాన కార్యదర్శి జాని, కార్యదర్శులు సత్యనారాయణ, హకీం, మున్వర్, కరీం, జమాన్, ఇనాయతుల్లా, కోశాధికారి మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# కేశినేని అసమర్దుడనే ప్రజలు ఓడించారు

## మాజీ ఎంఎల్‌సీ బుద్దావెంకన్న



**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో నమ్మకద్రోహులకు ప్రజలు తగిన సమయంలో సరైన రీతిలో గుణపాఠం చెబుతారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు వైకాంగ్రెస్ పార్టీలో చేరిన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) విషయంలో ప్రజలు ఈ విషయాన్ని రుజువు చేసారన్నారు. బుద్దా వెంకన్న మీడియాతో మాట్లాడుతూ కేశినేని నాని టీడీపీ ఎంపీగా ఉంటూనే వైకాంగ్రెస్‌కు కోవర్ట్‌గా వ్యవహరించారన్నారు. అయ్యా కోవర్ట్ నాని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు చంద్రబాబు పిలిచి నీకు పార్టీ లోక్‌సభ విప్ ఇస్తానంటే వద్దన్నావు, అది చాలా పెద్ద పదవని, దాని బాధ్యత తీసుకోలేని తిరస్కరించావు. నువ్వు బాధ్యత తీసుకోలేవనే నీది రతన్ టాటా రేంజీ అని తెలిసే నిన్ను చంద్రబాబు పక్కన పెట్టారంటూ తీవ్ర స్థాయిలో బుద్దా వెంకన్న విరుచుకుని పడ్డారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేననే నమ్మకం ఉన్నందున నిన్ను పక్కనబెట్టి నీ తమ్ముడి కేశినేని చిన్నిని విజయవాడ ఎంపీగా గెలిపించారు. పక్కనే ఉన్న గుంటూరు పార్లమెంటు స్థానంలో గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్‌ను కేంద్రమంత్రివర్గంలోకి పంపించారు. దీన్ని బట్టి అర్థమైంది ఏంటంటే, చెరపకురా చేదేవు? అంటూ బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఇద్దరు టీడీపీ ఎంపీలకు, ఒక బిజెపి ఎంపీకి స్థానం లభించడం మంచిపరిణామన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులోను కూటమి పక్షాలన్ని కలిసి పనిచేస్తాయన్నారు. పార్టీ నాయకత్వం ఆలస్యమైనా అన్ని విధాలుగా తనకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఆయన వ్యక్తం చేసారు. టీడీపీని నమ్ముకున్న వారికి ఎప్పటికి మంచి జరుగుతుందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తమ కూటమి అభ్యర్థి యలమంచలి సత్యనారాయణ(సుజనా) చౌదరి గెలుపు కూటమిపై ప్రజల పెట్టుకున్న నమ్మకాని చిహ్నం అన్నారు. రాష్ట్రంలో ఇక జగన్ పార్టీ గల్లంతవుతుందన్నారు. ఆ పార్టీ గాల్లో కలుస్తుందన్నారు. కేశినేని నానికి ఇక రాజకీయ భవిష్యత్తులేదన్నారు. సొంత తమ్ముడి కేశినేని శివనాథ్(చిన్ని) విజయవాడ పార్లమెంటు ప్రజలు గెలిపించారన్నారు. అయినవాళ్ళకే ద్రోహం తలపెట్టిన నాని లాంటి వాళ్ళు ప్రజాసేవకు పనికి రారని ఓటర్లు తీర్పు చెప్పారన్నారు.

# రాజధాని అమరావతికి కొత్త కళ

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరనున్న నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో నూతన కళ ఉట్టి పడుతుంది. గత ప్రభుత్వ హయాంలో అమరావతిలో పనులు, నిర్మాణాలు నిలిచిపోయాయి. ఐఏఎస్ అధికారులు, ఉద్యోగుల బహుళ అంతస్తుల భవనాలు, జ్యుడిషియల్ క్వార్టర్స్, ప్రభుత్వ టైప్ -1, టైప్-2 భవనాలు, శాశ్వత రాజధాని నిర్మాణ పనులలో భాగమైన జీఏడీ మెగా టవర్లు అన్ని పిచ్చిచెట్లతో కమ్మేసుపో యాయి. వాటిని తొలిగించేందుకు జంగిల్ క్లియరెన్స్ చేప ట్టారు. ఈ ప్రాంతంలో అభివద్ధి పనులు ఎక్స్‌పీ రియన్స్ సెంటర్ తాళాలు తెరిచి బూజు దులుపుతున్నారు. ఈ సెంటర్ నలువై పులా విస్తరించి ఉన్న పొదలను తొలగిస్తున్నారు. ఉద్దండ్రాయునిపాలెంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతికి శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్నారు. అమరావతి పైన కొనసాగుతున్న న్యాయ పరమైన చిక్కులను తొలిగించుకుంటూ ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారు. తొలి కేబినెట్ సమావేశంలోనే అమరావతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఘోర అవమానం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 9, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం ఎర్రపోతవరం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి ఘోర అవమానం జరిగింది. భారత రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి ఎరుపు రంగు అక్షరాలతో అంబేడ్కర్ దళిత కులాన్ని పిల్లి రాంబాబు అనే వ్యక్తిని ఉద్దేశించి ఉత్తరం రాసి విగ్రహం ఎడమ చేతికి తగలించి గుర్తు తెలియని దుండగులు ఘోరంగా అవమా నించారు. ఇంతటి దురాఘాతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంబేడ్కర్ విగ్రహానికి జరిగిన అవమానానికి నిరసనగా దళిత నాయకులు రవ్వ భూషణం నిరసన తెలియజేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసిన ఘాతుకంపై రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ స్పందించారు. మహనీయుడు మేధావి రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ విగ్రహానికి ఇంతటి ఘోర అవమానం జరగడం చాలా బాధాకరమన్నారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన దుండగులు ఏ రాజకీయ పార్టీ ట వారైనా, ఏ కులస్తులైనా వదిలే ప్రసక్తే లేదని ఆయన వ్యాఖ్యానించారు. అతి త్వరలో నిందితులను పట్టుకుని న్యాయ విచారణ జరిపించి తగిన శిక్ష పడేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. దళిత సోదరులు సమన్వయం పాటించాలని ఎవరూ ఉద్వేగానికి లోనుకావద్దని మరొక్కసారి ఇలాంటి దుర్ఘటనలు రామచంద్ర పురం నియోజకవర్గంలో



పునరావృతం కాకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, ఆదే శాల మేరకు డిఎస్పీ బి రామకృష్ణ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం ఘటన స్థలానికి చేరుకుని తగిన ఆధారాలు సేకరించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.దొరరాజు, పామర్రు ఎస్సై ఎస్‌కె జానీభాషా సమక్షంలో అందిన రిపోర్టు ప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివిధ రకాలైన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఎవరూ ఈ దుర్ఘటనకు పాల్పడింది అనే విషయంపై సిబ్బందిని మూడు టీంలుగా ఏర్పాటు చేసి, నిందితుల జాడలు కోసం వివరాలు సేకరిస్తున్నారు. అదేవిధంగా నిందితులను సాధ్యమైనంత త్వరలో పట్టుకుంటామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని చట్ట ప్రకారం ముద్దాయిలు ఎంతటి వారైనా ఎవరిని ఉపేక్షించేది లేదని నిందితులను కఠినంగా శిక్షిస్తామని సర్కిల్




పట్టుబడిన బియ్యం లారీ వద్ద అధికారులు

## పేదల బియ్యం అక్రమ రవాణా

# విజిలెన్స్ దాడులు,480 బస్తాలు సీజ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 9, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలో జొన్నాడ నుండి ఆలమూరు రోడ్డు లో అశోక్ లేలాండ్ లారీలో పి.డి.ఎస్ (రేషన్ బియ్యం)తో అక్రమ రవాణా చేస్తున్నారు. సమాచారం అందుకున విజిలెన్స్ రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులు వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ లారీలో 480 బస్తాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుమారు 23,500 కిలోల పి.డి.ఎస్ బియ్యంగా గుర్తించారు. ఈ పి.డి.ఎస్ బియ్యాన్ని కాకినాడ జిల్లా జగన్నాథపురంకు చెందిన ఎస్ నరసింహమూర్తి లారీలో శృంగవృక్షం, పాలకోడేరు మండలం, భీమవరంకు చెందిన కనక దుర్గా ట్రేడర్స్ నుండి లవన్ ఇంటర్నేషనల్ కాకినాడకు రవాణా చేస్తున్నారు. ఈ పి.డి.ఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారని అధికారులు చెప్పారు. రూ.18,69,250లు విలువ గల 23,500 కిలోల పి.డి.ఎస్ (రేషన్ బియ్యం)ను లారీని సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేశారు. 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు. రవాణా చేసు న్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుకు పోలీస్ స్టేషన్‌కు సిఫార్సు చేశారు. రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి కెవిఎస్‌వి సుబ్బారెడ్డి మాట్లా డుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ (చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఎవ్వరైనా పి.డి.ఎస్ (చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే ఆయా వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు జగన్నాథరెడ్డి, వలి, కిషోర్, సిఎస్‌డిటి అలీషా రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణం కోసం సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై 11వతేదీ ఉదయం మంగళవారం 11వ విడత అయోధ్యఅఖండపారాయణం162 శ్లోకాలతో చేపట్టనున్నారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగే ఈ అఖండపారాయణంలో 40వ సర్గనుండి 44వసర్గ వరకు 162 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహా మంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటనున్నాయి. వేదపండితులు అఖండపారాయణం చేయనున్నారు.



## వర్షాన్ని లెక్కచేయని భక్తులు

### సర్వదర్శనానికి 18గంటలుపైనే



**తిరుమల,జూన్9 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపునకు వస్తుండటం, వారాంతం, వరుససెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. రెండవశనివారం, ఆదివారం కలసి రావడంతో ఆదివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల భక్తుల క్యూలైన్లు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుం టున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 20గంటలపైగానే భక్తులు నిరీక్షిం చాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే మరోవారం రోజులు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. ఆదివారం సాయంత్రానికి 48వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మధ్యాహ్నం జోరువాన కురిసినా భక్తులు ఖాతరుచేయలేదు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం ఏపి మాజీస్పీకర్ తమ్మినేని సీతారామ్, తెలంగాణా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంవేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శిం చుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించిస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## నైరుతి ప్రభావం..తిరుమలలో జోరువాన

### జలమయమైన కొండ

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతు పవనాల ప్రభావంతో ఆదివారం సాయంత్రం తిరుమలలో భారీ వర్షం కురిసింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు ఆదివారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో మధ్యాహ్నం చల్లటిగాలులు వీచి జోరువాన అతలాకుతలం చేసింది. సాయంత్రం మొదలన వానరాత్రి కూడా చిరుజల్లులతో పడుతూనే ఉంది. కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు, ఘాట్‌రోడ్లు జలమయంగామారాయి. బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహ నాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్న పిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.



## రెండోఘాట్‌లో కూలిన వృక్షం

### అఘుమేఘాలపై తొలగించిన విజిలెన్స్

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతు వపనాల ప్రభావంతో తిరుమలకొండల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న జోరువానలకు ఆదివారం మధ్యాహ్నం రెండోఘాట్‌లో(అప్‌ఘాట్‌రోడ్డు)భారీ చెట్లు కూలిపోయాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డులో లింకురోడ్డు దాటిన తరువాత మూడుకిలోమీటర్ల ముందు కురిసిన వర్షానికి చెట్లు కూలాయి. రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. దీంతో ఘాట్‌లో తిరుమలకు వచ్చే వాహనాలు ఆగిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం అందుకున్న తిరుమల విఎస్‌ఒ నందకిశోర్, ఏవిఎస్‌ఒ, అటవీశాఖ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకున్నారు. స్వయంగా వీరే రోడ్డుపై పడిన రాళ్ళు, చెట్లు కొమ్మలను తొలగించి క్లియర్ చేశారు. క్షణాల్లో స్పందించడంతో తిరుమలకు వాహనాల రాకపోకలు యధాతథంగా సాగాయి.

# కేంద్ర మంత్రివర్గం ఇదే..



ఆదివారం ప్రమాణం అనంతరం రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో ప్రధాని మోడీ, ఇతర మంత్రులు

# మోడీ 3.0 సర్కార్

>> ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తన కేబినెట్‌సహచరులకు అభివాదంచేసారు. వరుసగా మూడోసారి సార్వత్రిక ఎన్నికల్లోను బిజెపిని విజయపథంలోనడిపించిన నరేంద్రమోడీ తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిననేతగా చరిత్రసృష్టించారు. నెహ్రూ తర్వాత ఏప్రధాని వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈస్థాయిలో గెలిపించలేదు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేదక ఉటుంబంలోజన్మించిన మోడీ రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత ఇక రాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు. తనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణమెజార్టీ సాధించగలిగారు. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ గ్యారంటీపేరుతో గెలుపుబాధ్యతలను తన భుజాలపై వేసుకుని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయ తీరాలకు చేర్చారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారంచేసిన రెండవ కాంగ్రెస్సేతర నాయకుడు ప్రధానిమోడీయే. అత్యధిక కాలంప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెస్సేతర నాయకుడిగా కూడా ప్రధానిమోడీ రికార్డు సృష్టించారు. ప్రధానిమోడీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గంనుంచి 1.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదే 2019 ఎన్నికల్లో 4.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రపతిభవన్ లాన్స్‌లో ఈ ప్రమాణస్వీకార వేడుకలు కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగాయి. ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రిగా పనిచేస్తూ బిజెపికి తిరుగులేని నాయకుడిగా ఎదిగిన నరేంద్రమోడీని 2014 ఎన్నికల సమయంలోనే ప్రధానిఅభ్యర్థిగా నరేంద్రమోడీని అప్పటి పార్టీ జాతీయ నాయకుడు రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించారు. అప్పటినుంచి కేంద్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడంతోపాటు రెండుపర్యాయాలు పూర్తికాలం పనిచేసిన ప్రధానిగా గుర్తింపుపొందారు. అంతేకాకుండా దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటుచేయడంలో ఆయన శక్తివంతమైన నాయకుడిగా కృషిచేసారు. 2024 ఎన్నికల్లో మూడోసారి ప్రధానిపదవిని చేపట్టి జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధాన మంత్రిగా రికార్డును సాధించారు. ఎన్డీయే కూటమిని వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించారు. అలాగే భారతీయ జనతాపార్టీని విజయపథంలో నడిపించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబంల్లఓ జన్మించిన మోడీ రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అప్పటినుంచి ఇక క్రియాశీలకరాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు.

# 8274 రోజులు+మోడీ

>> రికార్డులు చెపుతున్నాయి. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సైతం పదేళ్ల నాలుగురోజులపాటు పనిచేసారు. మొట్టమొదటి సిక్కు ప్రధానమంత్రిగాకూడా ఆయన రికార్డుసాధించారు. రెండుసార్లు యుపిఎ ప్రభుత్వంలోప్రధానమంత్రిగా పనిచేసారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలనుంచి మొట్టమొదటిసారిగా పివి నరసింహారావు కూడా నాలుగేళ్ల 330 రోజులపాటుపనిచేసారు. 1991 జూన్ 21నుంచి 1996 మే 16వ తేదీవరకూ ఆయన ప్రధానిగా పనిచేసారు. ప్రధానమంత్రులందరిలోనూ తాత్కాలిక ప్రధానిగా గుల్జారిలాల్‌నందా అతితక్కువ కాలం అంటే 13 రోజులు మాత్రమే ప్రధానిగా రెండుపర్యాయాలు వ్యవహరించారు. తర్వాత లాల్‌బహదూర్‌శాస్త్రి ఏడాది 216 రోజులు పనిచేసారు. ఇందిరాగాంధీజీ 11 ఏళ్ల 59 రోజులు, చరణ్‌సింగ్ 170 రోజులు, మొరార్జీ దేశాయ్ రెండేళ్ల 126 రోజులు, రాజీవ్‌గాంధీ ఐదేళ్ల 32 రోజులు, విపిసింగ్ 343రోజులు, సమాజ్‌వాదిజనతాపార్టీ నేత చంద్రశేఖర్ 223రోజులు, హెచ్‌డి దేవెగౌడ 324 రోజులు, ఇంద్‌కుమార్ గుజ్రాల్ 332 రోజులు, ఇపుడు నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టారు.

## ఎపికి ముగ్గురు, తెలంగాణకు ఇద్దరు

>> ఆయన తండ్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు కూడా కేంద్ర సంకీర్ణ కేబినెట్‌లో సభ్యునిగాపనిచేసినవారే. అలాగే పార్టీపరంగా ఎన్నికయిన నరసాపురం ఎంపి భూపతిరాజు శ్రీనివాస వర్మకు కేబినెట్‌లో సహాయ హోదా దక్కింది. ఆయనతోపాటుగానే మొదటిసారిగా ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల్లో అరంగేట్రంచేసి గుంటూరు ఎంపిగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్‌కు కూడా సహాయ మంత్రిపదవి లభించింది.

## 30 మంది కేబినెట్, ఐదుగురు స్వతంత్రులు
## 36 మంది సహాయమంత్రులు

**న్యూఢిల్లీ, జూన్ 9:** మూడోసారి ప్రధాన మంత్రిగా పాలన పగ్గాలుచేపట్టిన నరేంద్రమోడీ 72 మందిని తన మంత్రివర్గ సహచరులుగా తీసుకున్నారు. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా ఐదుగురు స్వతంత్ర పోర్టుఫోలియోలతో వ్యవహరిస్తున్నారు. మరో 36 మంది సహాయ మంత్రులుగా ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారంచేసారు. కేబినెట్‌లో ఆరుగురు మాజీ సీఎంలు కూడా ఉన్నారు. గతకేబినెట్‌లోపనిచేసిన సీనియర్లను ప్రధాని మోడీ ఈసారి కూడా కేబినెట్‌లోకి తీసుకున్నారు. కాగా కేబినెట్‌లో సామాజికవర్గాల వారీగాచూస్తే 27 మంది ఒబిసిలకు కేటాయిస్తే ఎస్సీలకు పది, ఎస్టీలకు ఐదు, మైనార్టీలు ఐదుగురికిమంత్రిపదవిఉలు దక్కాయి. ఇక పార్టీలవారీగా కూడాచూస్తే బిజెపికి సింహభాగం దక్కింది. 61 మందికి కేబినెట్‌లో చోటు లభించింది. జెడిఎస్‌కు ఒకటి, టిడిపికి రెండు, జెడియుకు రెండు, ఆర్‌ఎల్‌డి ఒకటి, అప్నాదళ్ ఒకటి, ఎజెఎస్‌యుకి ఒకటి, శివసేన షిండే వర్గానికి రెండు, చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపికి ఒకటి దక్కాయి. అత్యధికంగా గత ప్రభుత్వం లోని మంత్రివర్గసభ్యులకే పదవులు దక్కాయి.

**కేంద్ర కేబినెట్ మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో**

రాజ్‌నాథ్‌సింగ్(మాజీ రక్షణమంత్రి)
అమిత్‌షా(మాజీ హోంమంత్రి)
నితిన్ గడ్కరీ (మాజీ రోడ్డురవాణా, షిప్పింగ్ మంత్రి)
జెపినడ్డా (పార్టీచీఫ్‌ను మళ్లీ కేబినెట్‌లోకి తీసుకున్నారు)
శివరాజ్‌సింగ్ చౌహాన్ (ఎంపి మాజీ సీఎం)
నిర్మలా సీతారామన్(గత ప్రభుత్వంలో ఆర్థికమంత్రి)
డా. ఎస్. జైశంకర్(మాజీ విదేశాంగమంత్రి)
మనోహర్‌లాల్ ఖట్టర్ (మాజీ హర్యానా సీఎం)
హెచ్‌డి కుమారస్వామి (మాజీ కర్ణాటక సీఎం)
పియూష్‌గోయల్(మాజీ వాణిజ్య మంత్రి)
ధర్మేంద్రప్రధాన్ (మాజీ విద్యాశాఖ మంత్రి)
జితన్‌రామ్ మాంఝీ(హిందూస్థానీ ఆవామి మోర్చా మాజీ బీహార్‌సీఎం)
రాజీవ్‌రంజన్‌సింగ్ (లలన్‌సింగ్, బీహార్‌సీఎం నితీశ్ విధేయుడు)
శరభానంద సోనోవాల్ (మాజీ అస్సోం సీఎం)
కింజరాపురామ్మోహన నాయుడు (టిడిపి నేత ఎంపి)
డా. వీరేంద్రకుమార్ (బిజెపి మూడోసారి మంత్రి)
జువల్ ఒరమ్ (బిజెపి)
ప్రహ్లాద్‌జోషి(కేంద్రమాజీ మంత్రి)
అశ్విని వైష్ణవ్ (కేంద్ర మాజీ మంత్రి)
గిరిరాజ్‌సింగ్ (కేంద్ర మాజీ మంత్రి)
జ్యోతిరాదిత్యసింధియా (కేంద్రమాజీ మంత్రి)
భూపేంద్రయాదవ్ (కేంద్ర మాజీ మంత్రి)
గజేంద్రసింగ్ షెకావత్( కేంద్ర మాజీ మంత్రి)
అన్నపూర్ణాదేవి (బిజెపినేత మొదటిసారి మంత్రి)
కిరెన్‌రిజిజు( కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి)
మన్సుక్ మాండవీయ (కేంద్ర వైద్యఆరోగ్యశాఖ మాజీ మంత్రి)
హర్‌దీప్‌సింగ్ పూరీ(కేంద్ర మాజీ పట్టణాభివృద్ధిమంత్రి)
గంగాపురం కిషన్‌రెడ్డి (కేంద్ర మాజీ మంత్రి)
చిరాగ్‌పాశ్వాన్( ఎల్జేపి మొదటిసారి కేంద్ర మంత్రి)
సిఆర్‌పాటిల్ (బిజెపి)

=======

**సహాయ మంత్రులు స్వతంత్ర బాధ్యతలు**

రావ్ ఇందర్‌జీత్‌సింగ్ (ఆరుసార్లుఎంపి స్వతంత్రబాధ్యతలు)
జితేంద్రసింగ్ (ఉధంపూర్‌ఎంపి, కేంద్రమాజీ మంత్రి)
అర్జున్‌రామ్ మేఘవాల్ (కేంద్రకేబినెట్ మాజీ మంత్రి)
జయంత్‌చౌదరి (ఆర్‌ఎల్డీ,స్వతంత్ర ప్రతిపత్తి)

**సహాయ కేంద్ర మంత్రులు**

జితిన్‌ప్రసాద(యుపి మొదటిసారి మంత్రి)
శ్రీపాదనాయక్ (ఆరుసార్లు నార్త్‌గోవా ఎంపి)
పంకజ్ చౌదరి (గత కేబినెట్ సహాయ మంత్రి
కృష్ణపాల్ గుర్జర్ (ఫరీదాబాద్‌ఎంపి )
రామ్‌దాస్ అథవాలే(ఆర్‌పిఐ చీఫ్, గతకేబినెట్‌మంత్రి)
అనుప్రియా పటేల్ (అప్నాదళ్ చీఫ్ ఎంపి)
వి. సోమన్న (తుముకూరు కర్ణాటక)
సురేష్‌గోపి(కేరళ త్రిచూర్ ఎంపి)
చంద్రశేఖర్ పెమ్మసాని(టిడిపి మొదటిసారి మంత్రి)
ఎస్పీసింగ్ బాఘేల్ (ఆగ్రా ఐదోసారి ఎంపి)
శోభా కరాంద్లజే (బెంగళూరునార్త్ ఎంపి)
కీర్తి వర్ధాన్‌సింగ్ (మూడుసార్లు ఎంపి)
బిఎల్‌వర్మ (యుపి బిజెపి ఉపాధ్యక్షుడు)
శంతనుఠాకూర్ (బెంగాల్ ఎంపి )
బండి సంజయ్‌కుమార్ (కరీంనగర్ తెలంగాణ ఎంపి)
అజయ్‌తంటా(ఉత్తరాఖండ్ బిజెపినేత)
భూపతిరాజు శ్రీనివాసవర్మ
రక్షా ఖడ్సే
కమల్‌జీత్ షెరావత్
హర్ష్ మల్హోత్రా
ప్రతాప్‌రావ్ జాదవ్
ఎల్‌మురుగన్
కమలేశ్‌పాశ్వాన్
భగీరథ్‌చౌదరి,
సతీశ్‌చంద్ర దూబె
దుర్గాదాస్ ఉయికె
సుఖాంత్ మజుందార్
సావిత్రి ఠాకూర్
తోకన్‌సాహు
రాజ్‌భూషణ్‌చౌదరి,
నిముబెన్ బంభానియా
మరళీదర్ మోహోల్
జార్జికురియన్,
పవిత్ర మార్గరెట్టా

# సముచిత స్థానం

>>ప్రభుత్వం ఉందన్నారు. గడిచిన ఐదేళ్ళల్లో రాష్ట్రం ఏ విధంగా కుంటుపడిందో, నిర్లక్ష్యానికి గురైందో, ఆ లోటు అధిగమించేందుకు పెద్దఎత్తున వనరులు తెచ్చుకోవడం, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తనకు లోక్‌సభ స్పీకరు పదవి లభిస్తుందనే కథనాలపై పురందేశ్వరి స్పందించలేదు. కేంద్ర కేబినేట్‌లో బిజెపి తరపున చివరి వరకు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పురందేశ్వరికి బెర్త్ లభిస్తుందనే కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. అయితే బిజెపి అధినాయకత్వం పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న భూపతిరాజు శ్రీనివాసవర్మకు అవకాశం కల్పించింది. ఇక తెలుగుదేశం తరపున కేంద్ర కేబినేట్‌లో నలుగురి స్థానం లభిస్తుందని భావించినా ఇద్దరికే అవకాశం దక్కింది. అందులో నాయుడు సీనియర్ ఎంపీగా ఉన్నారు. చంద్రశేఖర్ మొట్టమొదటి సారిగా లోక్‌సభలో అడుగుపెడుతున్నారు.

# బస్సుపై కాల్పులు

>> ఉగ్రకార్యకలాపాలు తక్కువే. తాజాగా జరిగిన దాడితో ఉగ్రవాదులు విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. గతమూడు దశాబ్దాల్లో జమ్ము కాశ్మీర్‌లో యాత్రీకుల బస్సులపై దాడులుచేయడం ఇది రెండోసారి 2017 జులైలో కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో అమర్‌నాథ్ యాత్రీకుల బస్సుపై దాడులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురుమృతిచెందారు. మరో 19 మంది గాయపడ్డారు. గాయపడిన వారి జాబితాను రూపొందిస్తున్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ విశేష్‌మహజన్ తెలిపారు. ఒవక్క జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్రం సమాయత్తం అవుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘంప్రతినిధులు ఈమేరకు రాష్ట్రంలో పర్యటించారు. ఇలాంటి సమయంలో ఉగ్రదాడులు జరగడంపట్ల పాలకయంత్రాంగం కలవరం వ్యక్తంచేస్తోంది.

## పాక్ మినహా సార్క్ దేశాల ప్రతినిధులు హాజరు

**న్యూఢిల్లీ,జూన్ 9:** ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్స వానికి ఒక్క పాకిస్థాన్ మినహా ఇతర సార్క్ దేశాల నేతలు హాజరయ్యారు. రాష్ట్రపతి భవన్‌వద్ద ఏర్పాటుచేసిన ఈ వేడుకకు బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుతోపాటు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘె, నేపాల్‌ప్రధాని పుష్పకమల్ దహల్ ప్రచండ, మారిషస్‌ప్రధానమంత్రి ప్రవింద్ జగన్నాథ్, భూటాన్‌ప్రధానమంత్రి త్సే రింగ్ తోబ్గే ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఇక విపక్ష కూటమినుంచి ఒక్క ఖర్గేమాత్రమే హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎపిముఖ్యమంత్రి గావస్తున్న చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సతీసమేతంగా హాజరయ్యారు. యుపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీహార్ సీఎం నితీశ్‌కుమార్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్రచూడ్, మాజీ సీజెఐ ఎన్వీ రమణ, ఎన్సీపీ నేత అజిత్‌పవార్, బిజెపి సీనియర్ నాయకుడు మురళీమనోహర్ జోషి, తదితరులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 10-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చవితి సా. 4.15,
పుష్యమి రా. 9.39
వర్జ్యం ఉ. 11.30-1.14
దు.ము. 12.41-1.34, 2) మ. 3.19-4.12,
శుభ సమయం : ఉ. 9.00-9.40,
సా. 5.30-5.50
రాహుకాలం - ఉ. 7.30-9.00

## వారాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** కొత్త, పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

**కర్కాటకం :** శ్రమధికం. బంధువులతో ఏర్పడిన విబేదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** ముఖ్యులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

**తుల :** సంఘంలో గౌరవం పొంతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాహ యత్నాలు కలిసివస్తాయి.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** నూతన ఉద్యోగ లాభం పొందుతారు. ప్రముఖులను కలిసి విలువైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన, పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 2.5 లక్షల మందికి అర్హత

>> సాధించి సిఆర్‌ఎల్-7తో టాప్ మహిళా ర్యాంకర్‌గా నిలిచింది. ఈ మేరకు కామన్ ర్యాంక్ లిస్ట్, కేటగిరీ ర్యాంకుల జాబితాను ఐఐటీ మద్రాస్ విడుదల చేసింది. ఆదిత్య 346 మార్కులు, సందేశ్ 338 మార్కులు, కేడియా 337 మార్కులు, కుషాల్ కుమార్ 334 మార్కులు, రాజ్‌దీప్ మిశ్రా 333 మార్కులు, తేజశ్వర్ 331 మార్కులు, హేమంత్ దోషి 329 మార్కులు, సిద్విక్ సుహాస్ 329 మార్కులు సాధించి టాప్ 10లో ఉన్నారు. కాగా, జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26, 2024న దేశ వ్యాప్తంగా జరిగింది. రెండు సెషన్‌లలో జరిగింది. ఆన్సర్ కీ జూన్ 2న విడుదల కాగా... టాప్ 2.5లక్షల మంది విద్యార్థులు మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. ఈ ఏడాది జెఇఇ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ మార్కులు గణనీయంగా పెరిగాయి. కాగా, అభ్యర్థులు జేఈఈఏడీవీ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. పేపర్1, పేపర్2 రెండింటి స్కోర్ కార్డ్‌లను చూడవచ్చు.

# ముగ్గురు ఎపి మంత్రులు

>> అనుభవం కూడా లేదు. వృత్తిరీత్యా పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాపారవేత్త. తొలిసారి 2024లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. గుంటూరు నుంచి టిడిపి ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెం నుంచి వైద్యుడిగా అమెరికాకు వెళ్లి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. యు వరల్డ్ పేరుతో అమెరికాలో వైద్యవిద్య లైసెన్సింగ్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆన్‌లైన్ శిక్షణ సంస్థను ప్రారంభించారు. ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ రూ.వేల కోట్ల సంపాదన. అంతర్జాతీయ పరిశ్రమలు తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పనలో ఆయనకున్న అనుభవం కలిసొచ్చే అంశంగా మారింది. చంద్రశేఖర్ వయసు: 47 సంవత్సరాలు, విద్యార్హత ఎంబీబీఎస్, ఎండీ, తల్లిదండ్రులు పెమ్మసాని సాంబశివరావు. సువర్చల భార్య: డాక్టర్ శ్రీరత్న, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మరో కేంద్రమంత్రి పదవి దక్కించుకున్న నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మను కేంద్ర క్యాబినెట్‌లోకి తీసుకోనున్నారు. ఈ మేరకు పీఎంవో నుంచి ఆయనకు సమాచారం వచ్చింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వైకాంగ్రెస్ అభ్యర్థి గూడూరి ఉమాబాలపై 2.76 లక్షల ఓట్ల మెజార్టీతో శ్రీనివాస వర్మ ఘన విజయం సాధించారు. శ్రీనివాస వర్మ దశాబ్దాలుగా భాజపాకు సేవలందిస్తున్నారు. 1988లో ఆ పార్టీ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించారు. 1992-95లో జిల్లా యువమోర్చా అధ్యక్షుడిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భాజపా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. 2014లో భీమవరం పురపాలక వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గానూ సేవలందించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 866081
2nd Prize Rs.7000/- 12133
3rd Prize Rs.3500/-
06824 20894 27558 37693 45930
50394 69986 71942 72868 87879
4th Prize Rs.200/-
1742 2067 3306 3549 3714 4561 5721
7214 7448 8510
5th Prize Rs.100/-
1159 1365 5288 7039 7043 7259 7982
8847 9234 9492
6th Prize Rs.50/-
0009 1324 2713 3982 6651 8035 9368
0153 1376 2843 4050 6766 8326 9404
0253 1421 2919 4504 6803 8464 9411
0332 1427 3002 4945 6886 8468 9552
0469 1543 3065 4986 7126 8528 9562
0603 1828 3067 5233 7195 8531 9563
0745 1947 3136 5464 7205 8616 9696
0770 2167 3181 5489 7490 8790 9742
0881 2337 3210 5525 7695 8858 9849
0947 2366 3211 5776 7728 8862 9926
0998 2371 3541 5791 7761 8879
1202 2425 3581 5881 7909 9012
1217 2594 3797 5916 7916 9159
1226 2606 3860 5955 7932 9328
1238 2658 3871 6046 7954 9343

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 574542
2nd Prize Rs.7000/- 41897
3rd Prize Rs.3500/-
09487 34980 36930 38832 40170
54437 77671 82524 96903 98836
4th Prize Rs.200/-
2839 3436 4595 5219 5466 6471 6797
7187 8603 9894
5th Prize Rs.100/-
0288 1915 2362 3121 4772 4789 6024
6341 7343 9124
6th Prize Rs.50/-
0041 1743 2932 4487 5763 7275 9337
0217 1756 3005 4496 5822 7502 9346
0365 1820 3051 4598 5919 7838 9353
0620 1887 3099 4608 6079 7930 9371
0724 2049 3254 4618 6104 8236 9468
0825 2147 3271 4672 6262 8259 9597
0954 2151 3431 4683 6436 8581 9623
1308 2174 3503 4695 6443 8628 9634
1456 2328 3550 4704 6609 8666 9890
1536 2341 3574 4941 6743 8720 9941
1539 2598 3600 5090 6875 8809
1565 2616 3620 5106 6970 8849
1571 2626 4051 5137 7191 8864
1588 2828 4113 5214 7205 8881
1618 2832 4265 5721 7272 9180

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 426895
2nd Prize Rs.7000/- 25120
3rd Prize Rs.3500/-
08961 20599 35752 41392 42149
43431 79920 80241 89816 91390
4th Prize Rs.200/-
1138 1776 2067 2605 3142 4154 4318
6956 9829 9967
5th Prize Rs.100/-
1943 2248 3810 3870 5920 6458 7887
8007 8317 8531
6th Prize Rs.50/-
0256 2126 3332 4843 6366 7842 9239
0275 2219 3549 4856 6430 7846 9245
0332 2307 3660 5119 6569 7901 9302
0473 2385 3874 5171 7093 8229 9594
0600 2444 3977 5184 7178 8585 9603
0916 2539 3978 5486 7209 8620 9613
0974 2807 4045 5515 7340 8621 9739
1038 2824 4103 5624 7342 8720 9776
1080 2829 4138 5629 7469 8810 9946
1159 2984 4288 5670 7539 8859 9959
1198 3084 4373 5902 7571 8879
1472 3088 4723 6003 7574 8988
1575 3150 4788 6027 7593 8996
1880 3184 4807 6094 7711 9119
1887 3200 4809 6361 7813 9197

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 455630
2nd Prize Rs.7000/- 18806
3rd Prize Rs.3500/-
25646 37962 41052 45483 54896
56403 56681 67734 78847 82065
4th Prize Rs.200/-
2168 2450 3510 4458 4518 6125 6219
6944 7354 9500
5th Prize Rs.100/-
1001 2337 3823 5495 5531 7557 8213
8368 9320 9373
6th Prize Rs.50/-
0132 1863 3260 5243 6767 7969 9560
0138 1901 3311 5253 6777 8089 9581
0165 1938 3371 5316 6849 8198 9659
0223 2126 3431 5441 6857 8228 9687
0255 2160 3545 5591 6939 8362 9722
0658 2169 3591 5753 6962 8372 9727
0659 2358 4140 6040 7240 8495 9785
0838 2414 4217 6280 7456 8524 9807
0868 2629 4324 6339 7523 8698 9974
0880 2701 4677 6444 7687 8939 9977
0937 2719 4687 6494 7689 9220
1078 2811 4817 6495 7844 9299
1241 2863 4914 6586 7875 9311
1502 2956 5008 6674 7902 9455
1734 3228 5112 6684 7933 9536

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 263208
2nd Prize Rs.7000/- 93989
3rd Prize Rs.3500/-
01959 20475 23663 39434 47196
54370 66309 77237 88927 98359
4th Prize Rs.200/-
0144 0552 2414 3724 3774 6046 6162
7041 7869 8860
5th Prize Rs.100/-
1993 2893 3297 4872 6223 8333 8808
9030 9610 9970
6th Prize Rs.50/-
0004 2256 3254 5182 6375 7734 9425
0067 2288 3263 5186 6582 7782 9573
0194 2479 3539 5205 6690 7803 9574
0250 2634 3654 5278 6696 7939 9755
0388 2720 3731 5519 6708 8117 9823
0799 2725 3795 5571 6712 8208 9835
0807 2825 4057 5612 6830 8264 9869
0965 2851 4181 5631 6871 8552 9950
1174 2911 4448 5735 6897 8645 9961
1516 2927 4552 5738 7008 8747 9997
1620 3087 4708 5769 7103 8967
1773 3131 4809 5855 7119 8974
2009 3139 4897 6043 7249 9063
2057 3226 4944 6084 7269 9259
2176 3227 5042 6280 7437 9412

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 237469
2nd Prize Rs.7000/- 37330
3rd Prize Rs.3500/-
01839 01856 05467 10470 17637
28524 44637 58717 61253 95291
4th Prize Rs.200/-
3386 4736 4819 5323 6480 7991 8869
9178 9551 9672
5th Prize Rs.100/-
0635 0888 1685 1936 3100 4545 5576
5957 7982 8791
6th Prize Rs.50/-
0034 1905 3688 4708 6274 7345 9159
0195 1906 3694 4798 6306 7363 9266
0205 1979 3705 4832 6489 7480 9385
0436 2001 3811 5079 6564 7685 9482
0629 2659 3898 5136 6597 7765 9492
0701 2732 3952 5363 6632 7859 9510
0723 2775 3982 5404 6867 8058 9666
1254 3012 4137 5556 6876 8146 9730
1353 3071 4282 5563 7016 8342 9813
1394 3095 4337 5636 7100 8343 9848
1439 3209 4566 5698 7133 8602
1553 3440 4584 5938 7181 8751
1565 3496 4591 5991 7203 8764
1727 3546 4605 6103 7267 8977
1876 3614 4695 6205 7283 9140

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 615130
2nd Prize Rs.7000/- 38701
3rd Prize Rs.3500/-
00910 02870 10967 47065 49370
50842 60465 68735 89790 97742
4th Prize Rs.200/-
1302 1464 1691 1962 3035 3948 5457
5612 6450 8694
5th Prize Rs.100/-
1406 2015 3264 4093 5802 6844 6877
8218 8341 9086
6th Prize Rs.50/-
0201 1817 2920 4029 5552 7167 8636
0316 1822 3014 4163 5582 7305 8767
0491 1943 3091 4309 5617 7343 8852
0576 1956 3338 4503 5653 7423 9060
0613 1987 3426 4601 5665 7465 9087
0890 1995 3513 4796 5672 7486 9296
0965 2208 3550 4975 6164 7581 9449
1030 2302 3644 4998 6265 7782 9739
1185 2312 3720 5107 6276 8013 9746
1254 2543 3772 5173 6298 8301 9829
1326 2595 3778 5188 6489 8343
1409 2756 3846 5193 6520 8428
1524 2888 3920 5319 6772 8450
1762 2889 3927 5376 6847 8467
1796 2903 3987 5434 7024 8508

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 126391
2nd Prize Rs.7000/- 48485
3rd Prize Rs.3500/-
00433 01272 06504 32345 34189
52079 54339 58320 86965 91204
4th Prize Rs.200/-
0805 1708 2751 3704 4061 5029 7121
7598 7687 8747
5th Prize Rs.100/-
0261 0744 1355 2147 5427 6663 7238
9046 9056 9723
6th Prize Rs.50/-
0182 1593 3167 4949 5789 7394 9106
0601 1690 3194 5136 6058 7397 9151
0606 1789 3280 5139 6081 7957 9208
0638 1907 3533 5286 6093 7990 9387
0671 2122 3542 5311 6167 8023 9402
0934 2379 3572 5320 6374 8091 9528
0975 2406 4100 5337 6535 8275 9565
1062 2886 4122 5345 6556 8339 9631
1198 2902 4125 5364 6646 8389 9685
1223 2911 4134 5423 6788 8510 9907
1267 2955 4247 5448 6839 8522
1293 2957 4700 5500 6948 8539
1309 2974 4764 5586 7052 8703
1429 3115 4799 5668 7163 8761
1517 3143 4839 5754 7178 8776

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 432793
2nd Prize Rs.7000/- 43690
3rd Prize Rs.3500/-
02068 25149 27988 48256 48942
72855 77305 81771 85959 98732
4th Prize Rs.200/-
0821 1351 1409 1921 4975 6543 7597
8139 9769 9970
5th Prize Rs.100/-
0624 1246 1838 4904 6297 6863 7125
7886 8721 9167
6th Prize Rs.50/-
0143 1849 3217 4387 5784 7323 8679
0205 1897 3311 4410 5981 7391 8940
0478 2044 3409 4420 5991 7424 9051
0490 2169 3436 4426 5994 7539 9168
0589 2278 3484 4693 6040 7951 9228
0731 2550 3567 4793 6108 7997 9281
0739 2675 3678 4822 6178 8082 9298
0767 2829 3824 4938 6292 8157 9563
1000 2896 3858 4945 6352 8203 9609
1295 2963 3967 5097 6489 8230 9755
1299 3045 4018 5105 6867 8361
1305 3094 4196 5129 6874 8415
1312 3118 4312 5200 6988 8480
1328 3126 4323 5280 7122 8506
1848 3163 4364 5574 7148 8663

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 884999
2nd Prize Rs.7000/- 54514
3rd Prize Rs.3500/-
04561 34486 37137 41722 42699
81926 82390 90994 91543 98316
4th Prize Rs.200/-
1076 2902 3002 3109 3671 3780 5364
6396 7350 9410
5th Prize Rs.100/-
1826 2871 3167 3225 3378 3545 4157
6425 6631 7043
6th Prize Rs.50/-
0037 1723 3218 4569 6619 7687 8989
0276 1762 3313 4582 6745 7825 9077
0306 1881 3359 4684 6774 7867 9324
0465 1940 3363 4792 6786 7876 9595
0551 1994 3460 4822 6812 7919 9634
0618 2275 3584 4855 6954 7929 9700
0633 2320 3595 5104 7139 8079 9738
0679 2375 3706 5239 7181 8193 9763
0698 2389 3729 5284 7308 8283 9933
0736 2678 3887 5437 7436 8354 9968
0880 2684 4037 5701 7476 8406
1261 2756 4113 6138 7562 8576
1363 2852 4410 6365 7609 8643
1482 2862 4431 6532 7652 8829
1676 3209 4526 6539 7659 8929

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 816934
2nd Prize Rs.7000/- 38221
3rd Prize Rs.3500/-
16181 27531 38917 49822 51596
62922 73230 73518 84257 95543
4th Prize Rs.200/-
2443 2491 3821 4429 6463 6733 7324
9018 9577 9594
5th Prize Rs.100/-
1188 1835 1879 2362 3347 5305 7006
7329 7865 8018
6th Prize Rs.50/-
0091 1504 2676 3699 5290 6788 8404
0174 1514 2697 3823 5310 6915 8825
0365 1599 2718 3874 5319 7672 9097
0409 1702 2890 3967 5421 7715 9150
0694 1792 3037 4029 5437 7730 9278
0696 1842 3113 4087 5469 7849 9544
0722 2018 3155 4464 5615 7930 9665
0778 2040 3321 4494 5741 7941 9756
0800 2175 3322 4583 5896 8053 9788
1114 2180 3380 4588 6063 8071 9905
1150 2247 3425 4668 6320 8142
1411 2298 3440 4818 6578 8143
1417 2309 3476 4876 6622 8267
1494 2511 3514 4997 6636 8283
1503 2589 3684 5212 6652 8400

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 672837
2nd Prize Rs.7000/- 83463
3rd Prize Rs.3500/-
15695 26356 37812 48224 48824
59421 61699 72624 83833 94483
4th Prize Rs.200/-
0142 0464 1074 1242 1725 1754 1789
4476 7746 7931
5th Prize Rs.100/-
0492 1312 1612 1742 3527 4641 5762
9145 9303 9767
6th Prize Rs.50/-
0010 1827 2909 4361 5636 7504 8808
0114 1874 2937 4437 5765 7735 8846
0189 1906 3025 4492 5776 7797 8863
0308 2074 3223 4531 5845 7969 8934
0363 2094 3366 4538 5986 7975 8943
0439 2147 3462 4554 6105 8012 9310
0565 2211 3474 4613 6467 8027 9324
0694 2308 3491 4762 6603 8074 9332
0893 2314 3702 4797 6624 8075 9537
0927 2376 3724 4933 6995 8115 9690
0984 2461 4157 4986 7022 8302
0992 2498 4186 5102 7116 8473
1106 2572 4202 5120 7267 8514
1159 2693 4211 5302 7314 8562
1522 2835 4241 5618 7318 8792

## సమిష్టి కృషితోనే ఎన్డీఏ కూటమి ఘన విజయం..

### ఎమ్మెల్యే సుభాష్ కు అభినందనలు తెలిపిన జన సైనికులు..



**అంబాజీపేట, జూన్ 9, ప్రభాతవార్త..**
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేన, బిజెపిల సమిష్టి కృషితోనే ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఘన విజయం సాధించారని ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ కు అమలాపురంలో ఆయన స్వగృహం వద్ద పలువురు జన సైనికులు ఆదివారం అభినందనలు తెలిపారు. దుశ్శాలువా, పూలబోకెతో ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించేందుకు కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో అరిగెల సూరిబాబు, కొప్పినీడి సాయి సూర్య, యర్రంశెట్టి నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి..

### ఎంఈఓ ప్రకాష్..



**అంబాజీపేట,జూన్ 9, ప్రభాతవార్త..**
పోటీ ప్రపంచంలో ఉద్యోగ, టెక్నికల్ అంశాలతో కూడిన రంగాలలో స్థిరపడేందుకు ఆంగ్ల భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, అటువంటి ఆంగ్లభాషపై పట్టు సాధించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఎంఈఓ మోకా ప్రకాష్ అన్నారు. హైదరాబాద్ కు చెందిన వినాయక యాడ్స్ ఆధ్వర్యంలో అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత ఇంగ్లీష్, కమ్యునికేషన్ స్కిల్స్ తరగతుల శిక్షణ ముగింపు కార్యక్రమం బొంతు రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.గన్నవరం సీఐ డి. ప్రశాంత్ కుమార్ తో పాటు ఎంఈఓ ప్రకాష్ లు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ఇంగ్లీష్ ను ప్రతీ రోజు చదువుకోవడం వలన భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగిన వారు సమాజానికి సేవ చేయాలనే దృక్పథం రావడంపై అంబాజీపేటకు చెందిన వినాయక యాడ్స్ అధినేత బొక్కా వినాయకరావును పలువురు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇంగ్లీష్, కమ్యునికేషన్ స్కిల్స్పై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వల్లూరి జ్యోతి, వి.ఐశ్వర్య,ఎ.ఎస్.ఎన్.ప్రసన్నలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు షీల్డ్, సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే నెలరోజుల పాటు శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అంతకుముందు సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలాంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి గోపి, కదలి వెంకట్, కొర్లపాటి వెంకటేశ్వరరావు (డిల్లీ),జక్కంశెట్టి సతీష్, అల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల సొత్తును అపహరిస్తున్న అగంతకులు..

### మండలంలో వరుసగా జరుగుతున్న చోరీలు..

**అంబాజీపేట, జూన్ 9, ప్రభాతవార్త..**
మండలంలో మూడు గ్రామాల్లోని హిందూ దేవాలయాల్లో హుండీలు ఆదివారం అర్ధరాత్రి దాటిన సమయంలో చోరీకి గురయ్యాయి. దీనికి సంబంధించి ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.పెదపూడి కుడుపూడివారిపాలెంలో ఉన్న శ్రీ బాల కనకదుర్గమ్మ ఆలయ తలుపులను, తాళాలను పగలకొట్టి అందులో ఉన్న హుండీని దొంగిలించారు. ఈ హుండీలో సుమారుగా రూ.20 వేలు నగదు ఉండొచ్చని కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే పక్కనే ఉన్న శ్రీ సిద్ధి వినాయక ఆలయం తలుపులను, వాటి తాళాలను, డిబ్బీని పగలగొట్టారన్నారు. అంబాజీపేట జయంతి నగర్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ తలుపులను,వాటి తాళాలను పగలకొట్టి అక్కడు ఉన్న హుండీని పట్టుకుపోయారన్నారు. ఈ మేరకు అంబాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ముక్కామల్లో కూడా ఓ ఆలయంలో హుండీ చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం



**మామిడికుదురు.జూన్09 ప్రభాతవార్త.**
మామిడికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు కారుపల్లి కళ్యాణ్ బాబు అధ్యక్షతన స్థానిక ఎమ్మార్వో వద్ద ఎస్టీయూ 78 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి -2 మోకా వెంకన్నబాబు ముఖ్య అతిధిగా విచ్చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ మట్టా నాగరాజు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అభయ్ కన్వీనర్ ఉండ్రు శ్రీ రమణ, సి.పి.ఎస్ కన్వీనర్ నేల వెంకటేశ్వరరావు, కారుపల్లి సత్యనారాయణ, జల్లి కోటేశ్వరరావు,సయ్యద్ రూహి,తిరుమల బాల బాలాజీ,మానుపాటి మునీశ్వరరావు, అడబాల సూర్యనారాయణ, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దుర్గేష్ కు కూటమి శ్రేణులు అభినందనలు..

### అందరి సహకారంతోనే ఘనవిజయం..



**అంబాజీపేట,జూన్ 9, ప్రభాత వార్త..**
ఎన్డీఏ కూటమిలోని టిడిపి, తెలుగుదేశం,జనసేన, బిజెపి శ్రేణులతో పాటు, నియోజకవర్గ ప్రజల సహకారంతో ఘన విజయం సాధించామని జనసేన పార్టీకి చెందిన నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు లోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద అంబాజీపేటకు చెందిన టిడిపి, జనసేన నాయకులు ఎమ్మెల్యే దుర్గేష్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా కందుల దుర్గేష్ ఉమ్మడి తూర్పు జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అలాగే కూటమి అభ్యర్థుల గెలుపునకు సమన్వయంతో పనిచేసేలా కూటమి శ్రేణులను ముందుండి నడిపించారని ఎమ్మెల్యే దుర్గేష్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గణపతి వీర రాఘవులు, బొంతు గంగాధర రావు,మైపాల తాతాజీ, పెనమరెడ్డి నాగబాబు, రవణం రాము, అక్కల సత్తిబాబు, సూదాబత్తుల రవి,శిరగం జగత్, మంచాల లోకేష్, మై పాల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభను కలిసిన అప్పన్న దొర



**ప్రత్తిపాడు జూన్ 9 (ప్రభాతవార్త):** ప్రత్తిపాడు శాసన సభ్యురాలుగా నూతనంగా ఎన్నికైన వరుపుల సత్య ప్రభ రాజా ను మర్యాదపూర్వకంగా జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర,మురారి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి రాజారావు (రాజు) కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు య ర్రాబత్తుల గోవింద నాయుడు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పార్టీ ఘన విజయంతో తుమ్మలపల్లికి సత్కారం



**గండేపల్లి జూన్ 9 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం కె. గోపాలపురం గ్రామానికి చెందిన జనసైనికులు జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ని మర్యాదపూర్వక కలిసి కూటమి పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా రమేష్ ని ఘనంగా సత్కరించారు.

## స్వామివారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష 116లు విరాళం



**మామిడికుదురు.జూన్09 ప్రభాతవార్త.**
పి.గన్నవరం వాస్తవ్యులు కీ "శే" బోడపాటి శివ కృష్ణ ప్రసాద్ జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు బోడపాటి పద్మనాభం,సీతారత్నం దంపతులు ప్రతి సంవత్సరం విజయ దశమి రోజున అన్నదానము జరిపించు నిమిత్తం రూ.1,00,116 లు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ నకు ఆదివారం విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ సహాయ కమీషనర్,కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి,ఆలయ అర్చకులు, సిబ్బంది స్వామివారి చిత్రపటంతో పాటు లడ్డు ప్రసాదాలను అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం తామరాడ గ్రామ వాస్తవ్యులు కానూరి బాలాజీ శ్రీనివాస్,కనకదుర్గ వెంకటలక్ష్మి దంపతులు ఆదివారం రూ.40 వేలు విలువ చేసే 400 గ్రాముల వెండి శంఖం ఆలయ అర్చకులు సంప్రోక్షణ చేసిన అనంతరం శ్రీ బాల బాలాజీ స్వామి వారికి బహూకరించారు. వారికి దేవస్థానం తరపున స్వామివారి చిత్రపటం లడ్డూ ప్రసాదం అందించారు.

## నెహ్రూ మంత్రి కావాలని కోరుతూ జెడ్ రాగంపేట నుండి అన్నవరం పాదయాత్ర



**గండేపల్లి జూన్ 9 (ప్రభాతవార్త):**
జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మంత్రి కావాలని కోరుతూ గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), ఉండవల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది సభ్యులు జెడ్ .రాగం పేట నుండి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంకు పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. జగ్గంపేటలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు స్వాగతం పలికి వారితో పాటు కొంత దూరం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అఖండ విజయం సాధించాలని అన్నవరం పాదయాత్ర మొక్కు కోవడం జరిగిందని అదేవిధంగా ప్రజా నాయకుడు అయినటువంటి జ్యోతుల నెహ్రూకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన మంత్రి కావడంతో మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందని ఈరోజు సత్య దేవుడిని మొక్కుకుంటూ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఆయన కరుణాకటాక్షాలతో జ్యోతుల నెహ్రూ మంత్రి పదవి చేపట్టడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుల బాబ్జి, ఉండవల్లి వరప్రసాద్, కందుల విశ్వేశ్వరరావు, బుద్దాల శ్రీను, బొడ్డు సూరిబాబు, దేవరపల్లి వెంకటేష్, కొడత బుజ్జి, అలమండ లక్ష్మణ్, గ్రామ టిడిపి మహిళా అధ్యక్షురాలు సారిపల్లి సీతారత్నం మహిళలు పాల్గొన్నారు.

## 52 కేజీల కేక్ తో విజయోత్సవం నిర్వహించిన నెహ్రూ కుటుంబం



**జగ్గంపేట/గండేపల్లి జూన్ 9: ప్రభాతవార్త** జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తామరాడ మాజీ సర్పంచ్ గోకాడ శ్రీలత రాంబాబు దంపతులు ఏర్పాటుచేసిన 52 కేజీల భారీ కేక్ కట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, కుమార్తె తోట సునీత సర్వారాయుడు దంపతులు, నెహ్రూ సోదరుడు జ్యోతుల సుబ్బారావు తదితరులు హాజరై కేక్ కట్ చేసి విజయోత్సవ%శీ% నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గోకాడ రాంబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జ్యోతుల నెహ్రూ కి ప్రజలు 52,676 ఓట్లు మెజార్టీ ఇచ్చి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విజయాన్ని అందించారని 52 కేజీల కేకును కట్ చేయించడం జరిగిందని అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్గంలో కూడా స్థానం సంపాదించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,సత్తి సదాశివరెడ్డి, బస్వా చినబాబు, రిటైర్డ్ ఎమ్మార్వో మూలస్వామి,జ్యోతుల సత్యమూర్తి, కంచుమర్తి రాఘవ, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి సంబరాలు

**అమలాపురం,జూన్9,ప్రభాతవార్త** భారత ప్రధాని గా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తూన్న సందర్భంగా అమలాపురం భారతీయ జనతా పార్టీ సంబరాలు గడియారస్తంభం సెంటర్ లో ఆజాద్ నాగసుధా కొండ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. బాణాసంచా కాల్చి, స్వీట్ పంచారు. కొలువైన కేంద్ర ప్రభుత్వ నేతలకు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి జేజేలు పలుకుతూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పట్టణ అధ్యక్షులు పెంపరాల బాస్కర శాస్త్రి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆర్.వి.నాయుడు పాల్గొన్నారు. నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తూన్న సందర్భంగా ప్రపంచం అంతా సంబరాలు చెసుకుంటూన్నారని అని దేశం గర్వించగ్గ రోజని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు నల్లా అజయ్, నల్లా సంజయ్,ఆకెళ్ల నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కర్రి తాతరావు, యర్రమిల్లి పాండురంగ రావు, చిట్టూరి రాజేశ్వరి,నాలుగు మండలాలఅధ్యక్షులు,గుమ్మళ్ల రెడ్డినాయుడు,సాయి,కాశిన ఫణెంద్ర,కొండేటి ఈశ్వర్ గౌడ్, దూరి రాజేష్ ,బొంతు శివాజీ, జగతా శాంతి,పావులూరి వెంకట్,కొత్తపల్లి వంశి,కట్టా నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



కొత్త మంత్రులుగా ఎంపికైన ఎంపీలకు ప్రమాణ స్వీకారానికి ముందు తేనేటి విందు ఇచ్చి మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ప్రజల ఆకాంక్షలకు
# అనుగుణంగా..
## తేనీటి విందులోప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి ముందు బిజెపినుంచి కాబోయే మంత్రులకు తేనీటి విందును ఏర్పాటుచేసారు. దేశ అభివృద్ధికోసం ఈభేటీలో మోడీనేతలకు కీలకసూచనలు చేసారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టిసారించాలని దేశ అభివృద్ధికోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా పనిచేయాలనిమోడీ దిశానిర్దేశంచేసారు. మంత్రులుగా కేబినెట్‌లోప్రమాణస్వీకారంచేసే అందరితోనూ మోడీ తన నివాసంలో భేటీ అయ్యారు. ప్రతి ఒక్కరు కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించాలనిసూచించారు.
మీకు అప్పగించిన బాధ్యతలన్నింటినీ చిత్తశుద్ధితో నిజాయితీతో పూర్తిచేయాలని, అలాంటి నేతలనే ప్రజలు విశ్వసిస్తారని గుర్తుంచుకోవాలని స్పష్టం చేసారు. అందరు ఎంపిలకు గౌరవం ఇవ్వాలని, వారి స్థాయిని గౌరవించాలని సూచించారు. వారంతా ప్రజలనుంచి ఎన్నుకోబడినవారని వారిని గౌరవిస్తేప్రజలను గౌరవించినట్లేనన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులనుసైతం గౌరవించాలన్నారు. సమిష్టిగా సమిష్టిస్ఫూర్తితో పనిచేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బిజెపి సీనియర్లు అమిత్‌షా, రాజ్‌నాథ్, నితిన్‌గడ్కరీ, పియూస్‌గోయల్, అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్, మన్సుక్ మాండవీయతదితరులు ఈ సమావేశంలోపాల్గొన్నారు. కేబినెట్‌లోకి కొత్తగా మనోహర్‌లాల్ ఖట్టర్, శివరాజ్‌సింగ్ చౌహాన్, బండిసంజయ్, రవ్‌నతీత్‌సింగ్ బిట్టు తదితరులున్నారు.






ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి హాజరైన భూటాన్ ప్రధాని షెరింగ్ టొబ్గే, మాల్దీవ్స్ ప్రెసిడెంట్ మహ్మద్ మొయిజ్జు, నేపాల్ ప్రధాని పుష్పకుమార్ దహల్, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జగ్నాథ్

## కళింగ పీఠంపై
# తొలిసారి బిజెపి సిఎం

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో తొలిసారి ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి రెడీ అవుతోంది. జూన్ పదిన ప్రమాణస్వీకారం అనుకున్నారు. కానీ 12వ తేదీకి వాయిదావేసారు. ప్రధాని మోడీ బిజి షెడ్యూలు కారణంగా మార్పులు చేసారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయడం, మరుసటిరోజు కొత్త ఎంపిలతో మోడీ భేటీ అవుతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు బిజెపినేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్‌లు వెల్లడించారు. బిజెపి శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం వాయిదాపడింది. ఒడిశా కొత్తముఖ్యమంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ బిజెపి నాయకుడు కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్‌పుజారి పేరు తెరపైకి వచ్చింది. ఢిల్లీ బయలుదేరి వెళ్లడంతో సీఎం ఆశావహుల జాబితాలో పూజారి పేరు ఉందనే అంచనాలున్నాయి. 2019 ఎన్నికల్లో బార్‌గడ్ లోక్‌సభ స్థానంనుంచి గెలిచారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానంనుంచి గెలిచారు.
అయితే సీఎం ఎవరనే ఉత్కంఠ వీడాలంటే రెండురోజులు ఆగాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ అన్నారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు తుదినిర్ణయం తీసుకుంటుందన్నారు. రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజుజనతాదళ్ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకుగాను బిజెపి 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారంచేసిన కాషాయ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసంచేసుకుంది.

## బంగ్లాదేశ్ ఎంపి హత్యకేసులో పురోగతి



**కోల్‌కత్తా,జూన్ 9:** పశ్చిమబెంగాల్‌లో హత్యకు గురయిన బంగ్లాదేశ్ ఎంపి అన్వరుల్ అజీమ్ అనర్‌కేసులో పోలీసులు కొంతప్రగతిని సాధించారు. ఆయన శరీరభాగాలకోసం జరిపిన అన్వేషణలో ఒక కాలువలో మానవ ఎముకలను గుర్తించారు. ఈకేసుకు సంబంధించి కీలక అనుమానితుడిని నేపాల్‌లో అరెస్టుచేసిన పోలీసులు భారత్‌కు తీసుకువచ్చారు. ఆతడు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపుచేపట్టగా బాధితుడిగా భావిస్తున్న శరీరభాగాల ఎముకలు లభ్యమయ్యాయి. వైద్యులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో గాలింపు జరపగా ఆ కాలువలో మనిషికి సంబందించిన ఎముకలు లభ్యమయ్యాయి. వాటిని ఫోరెన్సిక్ పరీక్షకోసం పంపిస్తామని చెప్పారు. ఇతర శరీరభాగాలకోసం గాలింపు కొనసాగుతున్నదని పోలీసులు చెప్పారు. ఎంపి శరీరానికిసంబంధించిదిగా భావిస్తున్న సుమారు మూడున్నరకిలోల మాంసపు ముద్దను హత్యజరిగిన అపార్టుమెంట్‌సెప్టిక్ ట్యాంకులోనే గుర్తించారు. బంగ్లా ఎంపిని హత్యచేసిన అనంతరం ఆతడి శరీరభాగాలను ముక్కలుచేసి పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్న అంశం తెలిసిందే. అయితే కొన్ని ఇప్పటికే లభించినా అవి నిర్ధారించుకోవడం కష్టంగా ఉంది. దీనితో డిఎన్‌ఎ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం బాధిత ఎంపి కుమార్తె బంగ్లాదేశ్‌నుంచి కోల్‌కతానతకు వస్తుననఆనరు. ఈ హత్యకోసం ఎంపి సన్నిహితుడే నిందితులకు సుమారు ఐదుకోట్లుచెల్లించినట్లు ప్రాథమిక దర్యాప్తులో

## నవీన్‌బాబు సేవలకే
# బిజెడిలో చేరా!
## విడియో విడుదలచేసిన వికె పాండియన్

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాప్రజలు తనను క్షమించాలని, బిజెడీ చీఫ్ నవీన్ పట్నాయక్ విధేయుడు వికె పాండ్యన్ వ్యాఖ్యానించారు. నవీన్ జీని శాసిస్తున్నట్లు ఆయన రాజకీయ వారసుడిగా ప్రచారం జరగడం ఎన్నికల్లో బిజెడి ఓటమి నేపథ్యంలో క్రియాశీల రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లుప్రకటించారు. ఆదివారం ఇందుకు సంబంధించి విడియో సందేశం విడుదల చేసారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చానని, ఐఎఎస్‌లో చేరి ప్రజలకు సేవచేయాలనేది తన చిన్ననాటికోరిక అని చెప్పారు. భగవంతుడయిన జగన్నాథుడు దానిని తనకు అనుమతించారన్నారు. తన మూలాలు కేంద్రపారాకు చెందినవని తమిళనాడునుంచి ఒడిశాకు తాను వచ్చానన్నారు. వికె పాండ్యన్ ఒడిశా గడ్డపైకి వచ్చిన రోజునుంచే రాష్ట్రప్రజల ప్రేమ అపారమైన గౌరవం తనకు లభించాయన్నారు. తనకున్న ఏకైక ఆస్తి తన పూర్వీకులనుంచి సంక్రమించిందని అన్నారు. ఈ జీవితకాలంలో తాను సంపాదించిన అతిపెద్ద ఆస్తి ఒడిశాప్రజల ప్రేమ ఆప్యాయం ఆదరణ మాత్రమేనన్నారు. 12 ఏళ్ల కిందటే విఆర్‌ఎస్‌తీసుకుని తన గురువు అయిన నవీన్‌కు సహాయం చేసేందుకే బిజెడిలో చేరినట్లు పాండ్యన్ తెలిపారు. తనకు పదవి, అధికారం కోరికల్లేవన్నారు. బిజెడిలో కూడా ఏపదవిని నిర్వహించలేదన్నారు.

# ఫేక్ సిబిఐ, ఇడి పేరిట రూ.85 లక్షలు టోకరా

**న్యూఢిల్లీ, జూన్ 9:** బహుళజాతి సంస్థలో రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ బోగస్ సిబిఐ, కస్టమ్స్, నార్కొటిక్స్, ఆదాయపు పన్ను అధికారులు అంటూ చెప్పిన వారికి భయపడి 85 లక్షలు సమర్పించుకున్న వైనం వెలుగులోకి వచినచంది. వీరంతా స్కైప్ ఆధారంగా భయపెట్టి బదలీచేయించుకున్నట్లు తేలింది. ఎపిలోని విశాఖపట్టణంలో ఇందుకు సంబంధించి కేసునమోదుకాగా ఈ మోసం ఢిల్లీలో కూడా జరిగింది. ఈ గ్యాంగ్ చెక్కురూపంలో సొమ్ముతీసుకుని రాణా గార్మెంట్స్ పేరిట ఉన్న కంపెనీకి బదలీచేసింది. ఈ కంపెనీకి హెచ్‌డిఎఫ్‌సి ఖాతా ఢిల్లీలోని ఉత్తమ్‌నగర్‌లో ఉంది. ఎఫ్‌ఐఆర్‌లో వివరాలప్రకారం పోలీసులు ఈ గాంగ్ హెచ్‌డిఎఫ్‌సి ఖాతానుంచి రాణా గార్మెంట్స్‌కు ఉన్న 105 ఖాతాలకు కొద్దికొద్దిగా బదలీచేసారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఉత్తమ్ నగర్‌బ్రాంచ్ కూడా పోలీసు ఫిర్యాదుచేసింది. మూడేళ్లు ఉండగానే తాను స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నానని విదేశాల్లో కొడుకును చదివించేందుకు చూస్తున్నట్లు తెలిపారు.




గతమేనెల రెండోతేదీ తనకు సెటిల్‌మెంట్ చేసారని, నాకుమారుడు వీసా అపాయింట్‌మెంట్ అదేనెల 17వ తేదీ ఉందని, అయితే మే 14వ తేదీ తనను ఈ గ్యాంగ్‌మోసం చేసి 85 లక్షలు పంపించాలని డిమాండ్‌చేసింది. విశాఖలోని క్రైమ్‌బ్రాంచ్ ఈకేసు నమోదుచేసింది. బ్యాంకులో ఉన్న కొందరు కూడా ఇందులో ఉన్నారని, ఈ గ్యాంగ్‌కు ఆయన ఖాతాకు సంబంధించి అన్నీ తెలిసిపోయాయని రిటైర్‌మెంట్ తర్వాత ఎంతమొత్తం వచ్చిందన్నది కూడా తెలుసుకని ఆయన్ను భయపెట్టినట్లు తేలింది. సమీపంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకువెళ్లి చెక్కును వేయాలని కోరారన్నారు. ఢిల్లీలో ఉత్తమ్‌నగర్ బ్రాంచ్‌లో రాణా గార్మెంట్స్‌కు కెవైసి లేదని రాణాగార్మెంట్స్‌కు వెళ్లి చూస్తే ఆ స్థలంలో వేరొక కంపెనీ ఉందని రాణా ఓనర్ ఆచూకీ తెలియరాలేదని తెలిపారు. తనపేరు అనేక మనీలాండరింగ్; నార్కొటిక్స్ కేసుల్లో ఉందని, ఆధార్‌నెంబరు ఈ కేసులన్నింటితోను లింక్ అయి ఉందన్నారు.
బోగస్ డిసిపి మరో వ్యక్తికి కాల్‌చేసి తన సీనియర్ అధికారి అని చెపుతూ ఎఫ్‌ఐఆర్ ఫైల్‌చేయాలని ఆదేశిస్తున్నట్లు ఫోన్‌లో తెలిపాడు. విచారణలో తేలితే మొత్తం వెనక్కి ఇచ్చేస్తామని చెప్పారు. స్కైప్‌లో ఇంటరాగేషన్ అంటూ రెండురోజులపాటు నడిపించారని, ఇంటినుంచి బయటికి వెళ్లవద్దని, ఎవ్వరినీ పిలవవద్దనిచెప్పారన్నాడు. ఇలాంటి వాటితోనే తనను భయపెట్టి 85 లక్షలు కాజేసారని వాపోయాడు. కేసునమోదుచేసిన విశాఖ పోలీసులు వాట్సాప్‌కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. ఈ తరహా ఫిర్యాదులే తమకు సుమారు 300కోట్లకుపైగా మోసపోయినట్లు వచ్చాయని అన్నారు.

# శ్వేతసౌధాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదారులు



**వాషింగ్టన్, జూన్ 9:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా–ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్ అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలని ఈ ఆందోళన జరిగింది. దాదాపు 35,000 మంది నిరసనకారులు దీనిలో పాల్గొన్నారు. వీటిని ముందే ఊహించిన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలకు సంబంధించిన విడియోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారు చాలామంది ఎర్రని వస్త్రాలు ధరించి.. ఫ్రీ పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు.
కొందరు ఆందోళనకారులు దాదాపు 2 మైళ్ల పొడవైన బ్యానర్‌ను శ్వేతసౌధం వద్ద ప్రదర్శించారు. ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై నిరసనగా దీనిని ప్రదర్శించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి రఫాలోనే పాలస్తీనా వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. పొగ వెదజల్లే వస్తువులను శ్వేతసౌధ ప్రాంగణంలోకి నిరసనకారులు విసిరేశారు. ఈ సమయంలో అధ్యక్షుడు జోబైడెన్, ఆయన సతీమణి జిల్ ఇంట్లో లేరు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న డిడే స్మారక కార్యక్రమంలో పాల్గొననున్నారు.
మరోవైపు వాషింగ్టన్ డిసి మెట్రో పోలీసులు, సీక్రెట్ సర్వీస్ విభాగం దీనిపై స్పందిస్తూ.. తాము ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని వెల్లడించారు. నేరుగా శ్వేతసౌధానికి వెళ్లే రహదారి సహా పలు మార్గాలను మూసివేశారు. అమెరికాలో గత నెలలో పాలస్తీనా అనుకూల ఆందోళనలు మొదలయ్యాయి. విద్యాసంస్థల్లో తీవ్ర స్థాయిలో ఇవి జరుగుతున్నాయి. ఈ ఆందోళనల దెబ్బకు వంతెనలు, వైట్‌హౌస్‌కు దారితీసే రోడ్లను మూసేసి పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

# ముంబై విమానాశ్రయంలో తప్పిన పెనుప్రమాదం

**ముంబై, జూన్ 9:** వందలమంది ప్రయాణికులకు ముంబై విమానాశ్రయంలో పెనుప్రమాదం తప్పింది. ఓ ఇండిగో ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండ్ అవుతుండగా.. అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అవుతోంది. రెండింటికి మధ్య కొన్ని వందల మీటర్ల దూరమే ఉంది. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని విధుల నుంచి తప్పించింది. రెండు విమానాలు ఒకే రన్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఇండోర్ నుంచివచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ అవుతుండగా.. అదే సమయంలో ఎయిర్ ఇండియా విమానం తిరువనంతపురం వెళ్లేందుకు గాల్లోకి ఎగిరింది. ఈ ఘటనపై ఇండిగో స్పందించింది. తమ పైలట్ ముంబై ఎయిర్‌పోర్టు ఎటిసి సూచనలను తూచా తప్పకుండా పాటించాడని పేర్కొంది. 'జూన్ 8న ఇండిగో 6ఇ 6053 విమానానికి ఎటిసి నుంచి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించింది. మాకు ప్రయాణికుల సురక్షితమే ముఖ్యం. ప్రొసిజర్ ప్రకారం ఈ ఘటనపై మేం రిపోర్టు చేశాం' అని ఒక ప్రకటనలో వెల్లడించింది. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఈ ఘటనపై ప్రకటన విడుదల చేసింది. 'ఎఐ657 తిరువనంతపురం వెళ్లే విమానానికి ఎటిసి నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతే బయల్దేరాం. ఈ క్రమంలో సూచనల ప్రకారం మా విమానం టేకాఫ్ అయింది.

## మంత్రిపదవులు దక్కని
# స్మృతిఇరాని, అనురాగ్‌ఠాకూర్,నారాయణ్‌రాణే!

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రధాని నరేంద్రమోడీ కేబినెట్‌లోపనిచేసిన స్మృతి ఇరాని, అనురాగ్ ఠాకూర్, నారాయణ్‌రాణేలకు ఈసారి మంత్రివర్గంలో ఛాన్స్ లభించలేదు. ఇరాని ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో పోటీచేసి 1.6 లక్షల ఓట్లతో పరాజయం చవిచూసారు. కాంగ్రెస్ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ చేతిలో ఓడిపోయారు. గత ప్రభుత్వంలో ఆమె స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసారు. ఐదేళ్లక్రితం కాంగ్రెస్‌కు పట్టుకొమ్మగా నిలిచిన అమేథిలో రాహుల్‌గాంధీని ఓడించి గెలిచారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌నుంచి ఎన్నికైన అనురాగ్‌ఠాకూర్ క్రీడలు, సమాచార ప్రసార శాఖల మంత్రిగాపనిచేసారు. కొత్తప్రభుత్వంలో ఆయనకు మళ్లీ అవకాశం దక్కలేదు. అలాగే మహారాష్ట్రనుంచి ఎన్నికైన నారాయణ్‌రాణే గతంలో ఎంఎస్‌ఎంఇ మంత్రిగాపనిచేసారు. మహారాష్ట్రలోని రత్నగిరి సింధుదుర్గ్ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. పురుషోత్తం రూపాలా, అర్జున్ ముండా, ఆర్కేసింగ్, మహేంద్రనాథ్ పాండే, అశ్వినికుమార్‌చౌబే, వికెసింగ్; సాధ్వని రంజన్ జ్యోతి, సంజీవ్ బల్యాన్, దర్శన జర్దోష్, వి.మురళీధరన్, మీనాక్షిలేఖిలకు ఈసారి ఛాన్స్ రాలేదనే చెప్పాలి. ఈసారి గత కేబినెట్‌లోపనిచేసినవారు కొందరు వచ్చారు. మోడీకి అత్యంత సన్నిహితులుగా ఉన్న అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్; నిర్మలా సీతారామన్; ఎస్ జైశంకర్; నితిన్‌గడ్కరీ, మన్సుక్‌మాండవీయ, పియూష్‌గోయల్, అశ్విని వైష్ణవ్,ధర్మేంద్రప్రధాన్, భూపేంద్ర యాదవ్; ప్రహ్లాద్‌జోషి, కిరెన్ రిజిజు, సిఆర్‌పాటిల్, ఎల్. మురుగన్, హర్‌దీప్‌సింగ్‌పూరి, ఎంఎల్ ఖట్టర్; శివరాజ్‌సింగ్ ఛౌహాన్, గజేంద్ర సింగ్‌షెకావత్, సురేష్ గోపి, జితిన్‌ప్రసాదలకు చోటు లభించింది. ఇతర పార్టీలనుంచి హెచ్‌డికుమారస్వామి, జయంత్‌చ ఔదరి, ప్రతాప్ జాదవ్, రామ్‌మోహన్‌నాయుడు, సుధేష్‌వమతో, లల్లన్ సింగ్‌లున్నారు. రాజీవ్‌చంద్రశేఖర్ శశిథరూం చేతిలో కేరళలోని తిరువనంతపురంలో పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయితే గత కేబినెట్‌లో ఉన్న సీనియర్లలో మెజార్టీ సంఖ్యాపరంగా పదవులు దక్కినట్లు సమాచారం.

## ప్రమాణస్వీకారానికి
# ప్రతిపక్ష నేత హోదాలో ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 9:** ఎన్డీయేనుంచి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఇతర కేంద్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నట్లు పార్టీప్రకటించింది. రాజ్యసభ ప్రతిపక్ష నేత హోదాలో ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలకనాయకులతో సుదీర్ఘచర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్ ఈనిర్ణయానికి వచ్చింది. దీనితో ప్రమాణ స్వీకారోత్సవానికి కేవలం ఖర్గే మాత్రమే రానున్నట్లు స్పష్టం అయింది. మరోవైపు కూటమిలో భాగమైని తృణమూల్‌కాంగ్రెస్ పార్టీ ఈకార్యక్రమానికి హాజరు కాలేదు. కాగా ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకావాలని భారతీయ జనతాపార్టీ నాయకుడు ప్రహ్లాద్‌జోషి ఖర్గేకు ఆహ్వానం పలికినట్లు తేలింది. ముందురోజు పార్టీ నాయకుడు కెసి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ఆహ్వానాలు రాలేదని ప్రకటించిన సంగతి తెలిసిందే. విదేశీ నేతలకు ఆహ్వానం పలికిన ఎన్డీయే ప్రతిపక్షాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్‌కూడా ఇదేవిదంగా స్పందించారు. ఆహ్వానాలు అందలేదని అందువల్లనే ఇండియా కూటమి హాజరు అయ్యే అంశం పరిశీలిస్తామన్నారు. కాగా రాజ్యసభ ప్రతిపక్ష నేత హోదాలో ఖర్గేకు ఆహ్వానం పంపించడంతో ఆయన హాజరవుతున్నట్లు పార్టీ ప్రకటన విడుదలచేసింది.

## హింసను ప్రోత్సహించడాన్ని
# ఏమాత్రం ఆమోదించం: కెనడా

**టొరెంటో, జూన్ 9:** హింసను ప్రేరేపించే పనులను ఏమాత్రం ఆమోదించబోమని కెనడా ప్రభుత్వం పేర్కొంది. గత వారం వాంకోవర్‌లో కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు ఇందిరాగాంధీ హత్య చిత్రాలు ప్రదర్శించడంపై కెనడా పబ్లిక్ సేఫ్టీ మంత్రి డొమనిక్ ఎల్ లిబ్లెన్స్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇటీవల ఇందిరాగాంధీ హత్య చిత్రాలను వాంకోవర్‌ల్ ప్రదర్శించారు. హింసను ప్రోత్సహించడాన్ని మేం ఎప్పటికీ ఆమోదించబోం' అని డొమనిక్ పేర్కొన్నారు. మరోవైపు ఇండో–కెనడీయన్ చట్టసభ సభ్యుడు చంద్ర ఆర్య మాట్లాడుతూ.. 'వాంకోవర్‌లోని ఖలిస్థానీ మద్దతుదారులు భారతీయ ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు. హిందూ కెనడావాసుల్లో భయాందోళనలు సృష్టించడమే వీరిలక్ష్యం. కొన్నేళ్ల క్రితం బ్రాంప్టన్‌లో చేసిన కుట్రకు ఇది కొనసాగింపు మాత్రమే. కొన్ని నెలల క్రితం అమెరికాకు చెందిన ఖలిస్థానీ వేర్పాటువాది పన్నూ మాట్లాడుతూ కెనడాలోని హిందువులు తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలని బెదరించిన సంగతి తెలిసిందే.




ఆదివారం ఢిల్లీలో అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి ఈటల రాజేందర్

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
: fb.com/vaartha
10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం

**నరేంద్ర మోడీ** వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసి సరికొత్త రికార్డు సృష్టించారు. గతంలో నెహ్రూ, ఇందిరల కంటే ఎక్కువ కాలం ప్రధానిగా కూడా ఆయనదే రికార్డు. సీనియర్ మంత్రులను కొనసాగిస్తూ, వివిధ రాష్ట్రాలనుంచి సమతూకంతో మంత్రులను తీసుకొనడం మోడీ రాజకీయ పరిణతికి నిదర్శనం. మొదటి ప్రమాణ కార్యక్రమం తరహాలో ఇతర దేశాధి నేతలు పలువురిని రప్పించడం ఈ పర్యాయం మరో విశేషం. దేశంలోని అధికశాతం రాష్ట్రాలలో బిజెపిని అధికారంలోకి తెచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. తెలుగుదేశం, జనసేన, జెడియు చేరడంతో ఎన్డీయే మరింత బలోపేతమైంది. అలాగే ఒడిశా అదనంగా బిజెపి ఖాతాలోకి వచ్చింది.

# మోడీ 3.0 సర్కార్

## వరుసగా మూడోసారి మోడీ ప్రధాని పదవీస్వీకారం



ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణం చేస్తున్న నరేంద్ర మోడీ





ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

### రాష్ట్రపతి భవన్‌లో వైభవంగా జరిగిన మంత్రుల ప్రమాణ కార్యక్రమం

### రాజ్‌నాథ్, అమిత్ షా, గడ్కరీ సహా 72 మంది మంత్రుల ప్రమాణం

### 30 మంది కేబినెట్, 36 మంది సహాయ మంత్రులు

### ఒబిసిలకు 27, మైనార్టీలకు 5 బెర్త్‌లు

### మంత్రులతో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

### ఆరు దేశాల అధినేతలు రాక



ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన పలు దేశాధినేతలు

**న్యూఢిల్లీ,జూన్ 9:** భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు మోడీచేత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రమాణం చేయించారు. 2014లో మోడీ తొలిసారి ప్రధాన మంత్రి బాధ్యతలుచేపట్టి 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్క డంతో మళ్లీప్రధానిగా పగ్గాలుచేపట్టారు. నరేంద్ర దామోదరదాస్‌మోడీ అనేనేను అంటూ ప్రమాణస్వీకారంచేసిన తర్వాత గజిట్‌లో సంతకం చేసి రాష్ట్రపతికి

>>7




కిషన్‌రెడ్డి



బండి సంజయ్



రామ్మోహన్‌నాయుడు



పెమ్మసాని చంద్రశేఖర్



శ్రీనివాస్ వర్మ

## ఎపికి ముగ్గురు, తెలంగాణకు ఇద్దరు

**న్యూఢిల్లీ, జూన్ 9:** మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టిన నరేంద్రమోడీ కేబినెట్‌లో ఈసారి రెండు తెలుగురాష్ట్రాలకు సముచిత ప్రాధాన్యం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో మూడు మంత్రిపదవులు కేటాయించారు. ఒకరు కేబినెట్‌మంత్రికాగా ఇద్దరు సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. అలాగే తెలంగాణ రాష్ట్రంనుంచి గత కేబినెట్‌లోపనిచేసిన సీనియర్ నేత గంగాపురం కిషన్‌రెడ్డికి కేబినెట్ హోదా రాగా కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు సహాయ మంత్రిపదవి లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యునిగా గెలిచిన కింజరాపు రామ్మోహననాయుడికి కేబినెట్‌మంత్రిపదవి లభించింది.

>>7



ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని, కేంద్ర మంత్రులు

## 8274 రోజులు+మోడీ

### తొలి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ రోజులు పదవిలో..

**న్యూఢిల్లీ, జూన్ 9:** స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన పార్లమెంటులో ఎన్నికైన ప్రధానులందరికంటే ప్రస్తుత ప్రధాని ఎ క్కువ రోజులుపనిచేసి రికార్డుసాధించారు. మొత్తం 8274 రోజులకుపైగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానిగా కొనసాగారు. దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ మూడు పర్యాయాలు ప్రధానిగా కొనసాగినా 6130 రోజులు మాత్రమే పనిచేసారు. మొదటిప్రధానిరికార్డునుసైతం ప్రస్తుత హ్యాట్రిక్ ప్రధాని మోడీ అధిగమించారు. అలాగే స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 5829 రోజులు పనిచేస్తే,దివంగత మాజీ ప్రధాని భారతరత్న పురస్కార గ్రహీత అటల్‌బిహారి వాజ్‌పేయి 2272 రోజులుపనిచేసారు. అలాగే మొరార్జీ దేశాయి కూడా 2511 రోజులు పనిచేసినట్లు పార్లమెంటు చరిత్ర

>>7

## రాష్ట్రం నుంచి కేంద్రానికి ముగ్గురు మంత్రులు

### టిడిపి నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బిజెపి నుంచి శ్రీనివాసవర్మకు చోటు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వంలో ఎపి నుంచి ముగ్గురికి అవకాశం లభించింది. వారంతా ఆదివారం రాత్రి ప్రధానితో కలిసి ప్రమాణస్వీకారం చేసారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో టిడిని- జనసేన - బిజెపి ఎంపీలు విజయ కేతనం ఎగురవేశారు. పోటీ చేసిన 25 స్థానాల్లో 21 గెలుచుకున్నారు. ఇందులో 16 చోట్ల విజయం సాధించిన తెలుగుదేశం ఎంపీల్లో ఇద్దరికీ కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కింది.వారిలో నర్సా పురం లోక్‌సభనుంచి గెలుపసొందిన ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మ, టిడిపి ఎంపీలు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్ ఉన్నారు. కేంద్రమంత్రులుగా బాధ్యతలను చేపట్టిన కింజరావు రామ్మోహన్ నాయుడు వరు సగా మూడోసారి శ్రీకాకుళంఎంపీగా ఎన్నికయ్యారు. కేంద్ర మాజీ మంత్రి, దివంగత ఎర్రన్నాయుడి కుమారుడు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ఎర్రన్నాయుడి కుమా రుడిగా మంచిపేరుంది. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం ఉంది. రాష్ట్ర సమస్యలపై అనేకమార్లు పార్లమెంటు చర్చల్లో దాటిగా మాట్లా డారు. ఆయన స్వస్థలం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ,వయసు: 36 ఏళ్లు, విద్యార్హతలు బీటెక్, ఎంబీఏ, తండ్రి ఎర్ర న్నాయుడు మాజీ కేంద్రమంత్రి. రామ్మోహన నాయుడు తల్లివిజయలక్ష్మి, భార్య శ్రావ్య, కుమార్తె నిహిర అన్వి శివాంకృతి. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రామ్మోహన్ నాయు డుకు స్వయనా చిన్నాన్న.
మరో కేంద్రమంత్రి బాధ్యతలను చేపట్టిన పెమ్మ సాని చంద్రశేఖర్ తొలి పర్యాయం ఎంపీగా గెలిచారు. గతంలో ప్రజా ప్రాతినిధ్య

>>7

## జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో 2.5 లక్షల మందికి అర్హత

### గణనీయంగా పెరిగిన కటాఫ్ మార్కులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్9:** జెఇఇ(జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేసన్) అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి) మద్రాస్ ఆదివారం ఉదయం ఫలితాలను ప్రకటించింది. జనరల్ కేటిగిరీ అభ్యర్థులకు కనీసం కటాఫ్ 93.2 పర్సంటైల్‌గా ఉంది. కాగా,కటాఫ్ పర్సంటైల్ 2023లో 90.7,2022లో 88.4గా ఉండగా ఈసారి అంతకంటే ఎక్కువగా ఉంది. ఐఐటి ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటీ 360 మార్కులకు 355 సాధించి సిఆర్ఎల్(కామన్ ర్యాంక్ లిస్ట్) టాపర్‌గా నిలిచాడు. ఇక ఐఐటీ బాంబే జోన్‌కు చెందిన ద్విజా ధర్మేశ్ కుమార్ పటేల్ 360 మార్కులకు 332

>>7

## కేంద్రంలో ఎపికి సముచిత స్థానం




### బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రిమండలిలో ఏపీకి సముచిత స్థానం లభించిందని భారతీయ జనతాపార్టీ(బిజెపి) ఏపీ విభాగం అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.ముగ్గురికి కేంద్ర మంత్రి పదవులు లభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఏపీలో భారతీయజనతాపార్టీ, టిడిపి, జనసేన కలిసి కూటమిగా పోటీ చేసామన్నారు.మూడు మంత్రి పదవులను తాము పార్టీల పరంగా చూడమన్నారు. నర్సాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు మంత్రి పదవి లభించడం గురించి ఆమె ప్రత్యే కంగా మాట్లాడుతూ వర్మ భారతీయ జనతా పార్టీలో సామాన్య స్థాయి కార్యకర్తనుంచి పనిచేసా రన్నారు.ఆయన అత్యంత సమర్ధవంతంగాను, అంకిత భావంతో పార్టీ కోసం పనిచేసారన్నారు. ఆయనకు కేంద్ర క్యాబినేట్‌లో చోటు లభించడం తమందరికి సంతోషంగా ఉందన్నారు.
పార్టీని నమ్ముకున్న ప్రతి బిజెపి కార్యకర్తకు ఇది స్ఫూర్తిదాయకంశం అన్నారు.ఎంపీలు కింజెరపు రామ్మోనహనాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్‌లు మంచి ప్రతిభావంతులన్నారు. రామ్మోహన నాయుడు మంచి పార్లమెంటేరియన్‌గా రాణించా రన్నారు.ఇప్పుడు కేంద్రమంత్రులుగా అవకాశం దక్కించుకున్న వాళ్లు కచ్చితంగా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతామనే ఆశాభావం వ్యక్తం చేసారు. ఎపికి తగిన నిధులు సాధించడానికి వీరంతా తగిన కృషిచేస్తారన్నారు. అభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కారు ఎంతో అవసరమన్నారు. ఇక్కడ కేంద్రంలో ఎన్డీఏ

>>7

## 12న చంద్రబాబు ప్రమాణం

### ముహూర్తం: ఉదయం 11.27 గం.



**విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ నెల 12న అమరావతిలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇందుకు ముహర్తం ఖరారైంది.ఒక దశలో ప్రమాణ స్వీకారానికి ముందుగా నిర్ణచించిన ముహర్తం మారిందనే కథనాలు సీఎంవో ద్వారా వచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది.చంద్రబాబు ప్రమాణస్వీకార సమయంలో మార్పులు చేసినట్టు వచ్చిన సమాచారం పూర్తిగా అవాస్తమని తెలుగుదేశం పార్టీ వర్గాలు వెల్లడించాయి. షెడ్యూల్ ప్రకారం జూన్ 12న చంద్రబాబు ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారోత్సవం చేస్తారని టిడిపి తెలిపింది. అయితే ఏపీ సీఎంవో పేరుతో వచ్చిన ట్వీట్‌లో ఉదయం 9.27 గంటలకు ప్రమాణ స్వీకారం అని తప్పుగా పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఆ ట్వీట్‌ను సీఎంఓ తొలగించింది. ముందుగా నిర్ణయించిన సమయం (ఉదయం 11.27 నిమిషాలకు) ప్రకారమే చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని పార్టీ వర్గాలు నిర్ధారించాయి. ఇదే అంశాన్ని మళ్లీ సీఎంవో వర్గాలు స్పష్టం చేసాయి.

## రామోజీకి కన్నీటి వీడ్కోలు



హైదరాబాద్‌లోని ఫిల్మ్ సిటీలో సాగిన రామోజీ అంతిమ యాత్ర



పాడె మోస్తున్న చంద్రబాబు

- '8'లో

## కాశ్మీర్‌లో బస్సుపై కాల్పులు

### 9 మంది దుర్మరణం, 33 మందిపైగా గాయాలు

**శ్రీనగర్, జూన్ 9:** జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. యాత్రీకుల బస్సుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తొమ్మిది మంది యాత్రీకులు ప్రాణాలు కోల్పోయారు. 33 మందికిపైగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాత్రీకులు వైష్ణోదేవి ఆలయానికి వెళుతుండగా రియాసీ జిల్లాలో ఈఘటన జరిగింది.ఉగ్రవాదుల కాల్పుల క్రమంలో బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. వాస్తవానికి పొరుగుననే ఉన్న రాజౌరి, పూంఛ్ ప్రాంతాలతోపోలిస్తే రియాసీలో

>>7



పాక్ 6 బంతుల్లో 19 పరుగులు చేయాల్సి ఉండగా, కేవలం 13 రన్స్ ఇచ్చి అమెరికాకు చారిత్రక విజయం అందించాడు. ఈ లెఫ్ట్ అర్మ్ పేసర్ ఒరాకిల్ కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. క్రికెట్ మీద అసక్తితో పార్టటైమ్ క్రికెట్ అడుతున్నాడు. అతను యు–19 ప్రపంచ కప్ 2010లో భారత్ తరపున అడాడు. తదుపరి అమెరికా వెళ్లిన తర్వాత అక్కడ ఇంజినీర్ చేస్తూ ఆ దేశజట్టులో ప్రొఫెషనల్ క్రికెట్‌కూడా అడుతున్నాడు. అలాగే టీమిండియా సీనియర్ స్పిన్ అల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ఇంజనీరే. చెన్నైలోని ఎస్‌ఎస్‌ఎన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ నుండి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డిగ్రీ పొందాడు. కొంత కాలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన తదుపరి తనకున్న అభిరుచితో అశ్విన్ క్రికెట్‌లోకి వచ్చాడు.నప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన టెస్ట్ క్రికెటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు.

ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 2017లో పాక్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. ఇతను 2019 వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌కు కెప్టెన్సీ చేశాడు. నప్రస్తుతం అతడు పాక్ జాతీయజట్టులో భాగం కానప్పటికీ, క్రమం తప్పకుండా పిఎస్ఎల్ అడతాడు. సర్ఫరాజ్ కరాచీలోని దావూద్ యూనివర్సిటీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఇంజనీరుగా పనిచేశాడు. భారత్ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే బిఇ పూర్తి చేశాడు. కొంత కాలం ఇంజినీరుగా పని చేస్తూ క్రికెట్ వైపునకు మళ్లాడు. కుంబ్లే భారత్ తరపున 132 టెస్టులు, 271 వన్డేలు అడాడు. ఇప్పటి వరకూ, ఒకే టెస్టు ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన ఏకైక భారత్ బౌలర్ కావడం విశేషం.

మరో టీమిండియా మాజీ లెజండరీ బౌలర్ జవగల్ శ్రీనాథ్ కూడా వృత్తి రీత్యా ఇంజినీరు. ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలసీలో డిగ్రీ చేశాడు. మెసూరులోని జయ చామరాజేంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో బిఇ పూర్తి చేసి, ఇంజినీర్‌గా పని చేశాడు. తదుపరి శ్రీనాథ్ క్రికెట్‌లో ప్రవేశించి భారత్ తరపున 67 టెస్టులు, 229 వన్డేలు అడాడు.

**న్యూ ఢిల్లీ:** క్రికెట్ అటలో ఏ దేశానికైనా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం అంత సులభం కాదు. కింది స్థాయి నుండి కష్టపడాల్సి ఉంటుంది. స్కూల్ ఏజ్ నుండి శ్రమించాలి. బెస్ట్ ట్రైనింగ్ తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అటువంటి వారంతా చదువులపై ఎక్కువ సమయం కేటాయించలేరు. దీంతో ఇంటర్నేషనల్ క్రికెటర్స్ విద్యార్హత చలా తక్కువగా ఉంటుందనే అభిప్రాయం చలా మందిలో ఉంటుంది. కానీ అటువంటి శిక్షణలు ఏవీ లేకుండానే పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయిన క్రికెట్ ప్లేయర్లుగా ఉన్నారు. ప్రస్తుత ప్రపంచ కప్–2024లో అమెరికా చేతిలో అనూహ్య ఓటమి చెందిన పాకిస్థాన్ అందుకు కారణం సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కావడం విశేషం. సూపర్ ఓవర్‌కి దారి తీసిన ఈ మ్యాచ్‌లో అద్భుతమైన విజయం అందుకోవడంలో భారత సంతతికి చెందిన అమెరికా జట్లులోని ప్లేయర్ సౌరభ్ నేత్రావల్కర్ సూపర్ ఓవర్ బౌలింగ్ చేసిన ఘనత అందుకున్నాడు.






## ఆన్‌లైన్‌లో బ్యాంకులకు కె

**ముంబై, జూన్ 9:** బ్యాంకులో ఖాతా ఉన్నా, ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నా, ఇతర ఆర్థిక కార్యకలాపాలు సజావుగా జరగాలన్నా కెవైసి వివరాలు తెలియచేయడం తప్పనిసరి. కస్టమర్ల ఖాతాకు భద్రతను పెంచడంతో పాటు, మోసా లను నివారించడంలో భాగంగా బ్యాంకులు కెవైసి వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కోరుతుంటాయి. ఈ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో తెలియక చాలా మంది ఇబ్బందిపడు తుంటారు. ప్రస్తుతం అనేక బ్యాం కులు తమ కస్టమర్లకు కెవైసి వివరాలు ఆన్‌లైన్ లోనే అప్‌డేట్ చేసుకునే సదుపాయాన్ని అంది స్తున్నాయి. ఎస్‌బిఐ ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి 'మై అకౌంట్ అండ్ ప్రొఫైల్' సెక్షన్ కింద కనిపించే 'అప్‌డేట్ కెవైసి'పై క్లిక్ చేయాలి. ఎస్‌బిఐ అకౌంట్‌ను ఎంచుకొని 'నెక్స్ట్'పై క్లిక్ చేసి మీరు సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. హెచ్‌డిఎఫ్‌సిలో రీ–కెవైసిని వెబ్‌సైట్‌లోనే సులువుగా చేసు కోవచ్చు. పోర్టల్‌లోని వ్యక్తిగత విభాగంలో దీనికి సంబంధించిన లింక్‌ఉంటుంది. లేదంటే బ్యాంకు నుంచి సంబంధిత ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకుని వివరాలు నింపి, పత్రాలు జోడించి దగ్గర్లోని బ్యాంకు శాఖకు పంపించాలి. లేదంటే నేరుగా బ్యాంకు శాఖలో అందించొచ్చు. ఐసిఐసిఐ నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. ఒకవేళ మీ కెవైసి అప్‌డేట్ చేయాల్సి ఉంటే స్క్రీన్‌పైనే చూపిస్తుంది. అక్కడే కనిపించే ఆథరైజేషన్ బాక్స్‌పై టిక్ చేసి 'అప్‌డేట్ త్రూ డాకు అప్‌లోడ్' ఆప్షన్‌ను ఎంచుకోండి. వివరాల్లో ఏవైనా మార్పుల వాటిని అప్‌డేట్ చేసి పాన్ కార్డ్‌ను అప్‌లోడ్ చేయాలి. చిరు వివరాలను కూడా అక్కడే మార్చుకోవచ్చు. లాగిన్ వివరాలతో బ్యాంకు వెబ్‌సైట్‌లో లాగిన అవగానే 'సర్వీసెస్) కింద కనిపి 'రీ–కెవైసి'పై క్లిక్ చేసి వివరాలు అప్‌డేట్‌చేసేయొ చ్చు. అయి పోర్టల్‌లో లాగిన్ అవ్వ గానే రీ–కెవైసిని పాప్–అప్ ఉంటుం అథెంటికేషన్‌లో కెవైసి పూర్తి చేయొచ్చు.

## మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ లేఆఫ్స్..




**వాషింగ్టన్, జూన్ 9:** కరోనా ఉద్ధృతి కొనసాగిన వేళ స్టార్టప్‌లు సహా చిన్న కంపెనీలు ఎక్కువగా లేఆఫ్స్ ప్రకటించాయి. ఖర్చులు భరించలేక, రెవెన్యూ జనరేట్ చేయలేక ఇబ్బంది ఎదుర్కొన్నాయి. ఇక విధిగాని పరిస్థి తుల్లో ఉద్యోగుల తొలగింపు తప్ప మరొక మార్గం లేకపోయింది. కానీ దిగ్గజ కంపెనీల పరిస్థితి అలా కాదు. పేరు కు మాత్రం ఖర్చులు తగ్గింపు అని చెప్పుకుంటూ, ఆ మొత్తాన్ని ఏఐ వంటి కొత్త టెక్నాలజీల అభివృద్ధి దిశగా మళ్లిస్తూ డబుల్ గేమ్ ఆడుతు న్నాయి. ప్రపంచస్థాయి టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి లేఆఫ్స్‌తో విరుచుకుపడింది. ఈ యేడాది జనవరిలో 10వేల మందిని తొలగించగా, మరోసారి వెయ్యి మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమైంది. ఈ మధ్యలోనూ అడపాదడపా కొద్ది మొత్తంలో సిబ్బందిని తొలగిస్తూనే వస్తోంది. కాగా ఇప్పుడు మైక్రోసాఫ్ట్ మిక్స్ద్ రియాలిటీ, అజూర్ విభాగాలపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆ రెండు సెగ్మెంట్ ఉద్యోగులు లేఆఫ్స్ వల్ల ప్రభావితం కానున్నట్లు తెలిసింది.

ఓ పక్క ఉద్యోగులను తొలగిస్తూనే మరోపక్క మిక్స్‌డ్ రియాలిటీలోని హోలోలెన్స్ 2 ఆగ్మెంటెడ్ రియాల్టీ హెడ్సెట్ అమ్మకాలను కొనసాగిస్తామని ప్రకటిం చింది. ఇప్పటికే ఉన్న తమ కస్టమర్లకు సపోర్ట్ ఇచ్చే విషయంలో వెనకడుగు వేయమని హామీ ఇచ్చింది. రక్షణ శాఖకు సంబంధించి ఐవిఎఎస్‌కు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది. మిక్స్‌డ్ రియాలిటీ హార్డ్వేర్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి పెట్టుబడులుపెట్టడం కంటిన్యూ చేస్తామని వెల్లడించింది. ఇక అజూర్ టీంపై కూడా మైక్రోసాఫ్ట్ తన మార్కును చూపిం చింది. మిషన్ ఇంజినీరింగ్, అజూర్ ఫర్ ఆపరేటర్స్ విభా గాల్లో వందలాది మందిని ఇంటికి పంపుతోంది. స్పేస్ టెక్నాలజీస్, క్వాంటం కంప్యూటింగ్ వంటి సాంకేతికల డెవలప్ మెంట్ ప్రాజెక్టుల్లో ఇది అంతర్భాగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ తొలగింపులను కంపెనీ ప్రతినిధి ధ్రువీకరించారు. కానీ ఇందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

# రామోజీకి కన్నీటి వీడ్కోలు

## అశేష అభిమానుల అశ్రుతర్పణం మధ్య అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

## కిషన్‌రెడ్డి, చంద్రబాబు, జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు తుమ్మల, జూపల్లి, సీతక్క, గిరీష్ సంఘీ సహా పలువురు ప్రముఖులు హాజరు

## స్వయంగా పాడె మోసి రామోజీకి శ్రద్ధాంజలి ఘటించిన చంద్రబాబు



ఫిల్మ్‌సిటీలో రామోజీరావు పార్థివదేహానికి అంత్యక్రియల దృశ్యం



అంత్యక్రియల వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్) జూన్ 9, ప్రభాతవార్త:** రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర ముగిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన యాత్ర.. ఆయన ముందే సిద్ధం చేసుకున్న స్మారక కట్టడం వరకు కొనసాగింది. అక్షర యోధుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు వివిధ పార్టీలకు చెందిన నేతలు, రామోజీ గ్రూపు సంస్థల ఉద్యోగులు, ప్రజలు తరలివచ్చారు. రామోజీరావు పార్థివదేహం వద్ద కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఫిల్మ్‌సిటీలోని రామోజీ గ్రూపు కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు అంతిమయాత్ర సాగింది.

**అంతిమయాత్రలో కుటుంబసభ్యులు**

అంతిమయాత్ర వాహనంపై కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్.కిరణ్, కోడళ్లు శైలజాకిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్, కుటుంబసభ్యులు ఉన్నారు. వీరితోపాటు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీమంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితరులు వాహనంపై ఉన్నారు.

**రామోజీరావు పాడె మోసిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు**

రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర స్మృతివనం వద్దకు చేరుకుంది. ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. రామోజీ గ్రూపు సంస్థల కార్యాల యాల మీదుగా స్మారక కట్టడానికి చేరింది. అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతివనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీ ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**అధికార లాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు**

అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికార లాంఛనాలతో పూర్తి చేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి.

**అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు**

అంత్యక్రియల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు బిజెపి ఎంపిలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. కేంద్ర మాజీమంత్రి సుజనాచౌదరి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామ కృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 9, ప్రభాతవార్త :** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన చిట్టూరి యఘ్నేశ్వర నారాయణ గుప్తా మరియు ఆయనకుటుంబ సభ్యులు రు.1,01,116 ల విరాళాన్ని ఆదివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి భక్తులు ఆదివారం కావడంతో పెద్దఎత్తున తరలివచ్చారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు.

**అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నృత్యనీరాజనం కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వై రాజేశ్వరి శిష్యబృందం నృత్య ప్రదర్శన ఆదివారం భక్తులను అలరించింది.

**ఆదాయం రు.51లక్షలు:** దుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఆదివారం కొనుగోలు చేసిన పలు రకాల సేవా టికెట్ల ద్వారా రు.51,03,032ల ఆదాయం లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

# గనుల శాఖ, ఏపీఎండీసీ కార్యాలయాలు సీజ్

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గనుల శాఖ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా జంట పదవులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డిపై ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఇప్పటికే పలు అభియోగాలతో ఆయనను బదిలీ చేసింది. ఈ నేపథ్యంలోఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని గనులశాఖ కార్యాలయం, తాడిగడప సమీపంలోని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్యాలయాలను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకుని సీజ్ చేసింది. కార్యాలయంలోని అన్ని విభాగాలను పోలీసులు సోదాలు చేసి పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. కీలకమైన ఫైళ్లు, హార్డ్‌డిస్క్‌లు, ఇతర సమాచారం బయటకు వెళ్లకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వం ఈ విషయంలో శాఖాపరంగా కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అప్పటి వరకు ఆఫీసు మూసేఉంటుందని ఉన్నతాధికార వర్గాలు తెలిపాయి. కాగా, గనుల శాఖ ఆధ్వర్యంలో ఇష్టానుసారంగా బీచ్‌శాండ్, బెరైటీస్, ఇసుక, బొగ్గు, ఇతర ఖనిజాల వేలం, టెండర్లు, అమ్మకాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. తద్వారా వేల కోట్ల అవినీతి జరిగిందనే విమర్శలు ఉన్నాయి. వైసీపీ ముఖ్యులకు వెంకటరెడ్డి భారీ లబ్ధి చేకూర్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాల నడుమ గనుల శాఖ డైరెక్టర్‌గా, ఎండీసీ ఎండీగా యువరాజ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీఐఐసీ భవనంలోని తన కార్యాలయంలో గనుల శాఖ అధికారుల సమక్షంలో ఆయన చార్జ్ తీసుకున్నారు. అనంతరం గనుల శాఖ కార్యకలాపాలు, చేపట్టిన ప్రాజెక్టులు, కీలక అంశాలపై రెండు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. పలు కీలకంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు.

**వీసీలు హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్లద్దు- ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు**

ఏపీలో ప్రభుత్వం మారాక శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ఘన విజయం సాధించింది. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ క్రమంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నిన్నటికి నిన్న ఉన్నతాధికారుల సెలవులను రద్దు చేయగా ఇప్పుడు ప్రభుత్వ యూనివర్సిటీల ఉపకులపతులు హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్లద్దని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. షెడ్యూల్ ప్రకారమే ప్రవేశాలు నిర్వహించాలని ఆదేశించింది. ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్, ఎస్పీలను సంప్రదించి పరిష్కరించుకోవాలంది. శాఖాపరమైన సమస్యలకు ఉన్నత విద్యాశాఖను సంప్రదించాలని సూచించింది. ఇటు ఆంధ్ర వర్సిటీలో కీలక దస్త్రాలు మాయం అని పత్రికల్లో వచ్చిన వార్తలను అవాస్తవమని రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్ట నుండటంతో డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే. మున్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని అధికార వర్గాల్లో గుబులు మొదలైందని పలువురు చర్చించుకుంటున్నారు.

# హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్ చేసిన ఢిల్లీ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పోలీసు శాఖలోని కీలకమైన హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని బహిరంగంగా వేలం వేసిన ఢిల్లీకి చెందిన నేరగాడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇంతకుముందు ఢిల్లీలో ఆధార్‌కార్డుల వివరాలు భద్రంగా వుండే సర్కారు యాప్‌ను ఇదే తరహాలో హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని లీక్‌చేసినట్లు తేలింది. వివరాలను డిజిపి రవిగుప్తా ఆదివారం మీడి యాకు వెల్లడించారు. రాష్ట్ర పోలీసు శాఖలో హాక్ ఐ ప్రత్యేకత గురించి తెలిసిందే. మొబైల్ అప్లికేషన్‌గా వున్న ఈ యాప్‌ను మహిళలతో పాటు అనేకమంది పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వాడుతుండడం విదితమే. హాక్ ఐ యాప్ ఏర్పాటయ్యాక మహిళలతోపాటు అనేక మంది బాధితులు నేరుగా పోలీసులకు యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం సులభతరంగా మారింది. ఈ యాప్‌ను వారంరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్‌చేసి ఇందులోని సమాచా రాన్ని బహిరంగ పరచి వాటిని వేలంవేస్తున్నట్లు సోషల్ మీడియా లో వెల్లడించడం సంచలనం రేపింది. దీనిపై సైబర్‌సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసు నమో దుచేసి ప్రత్యేక ఉపకరణాలను వాడి హాక్ ఐ యాప్‌ను ఎవరు హ్యాక్ చేశారనే దానిపై విచారిం చగా ఢిల్లీకి చెందిన ఓ నేరగాడు ఈ నేరానికి పాల్పడినట్లు తేలింది. గత యేడాది ఢిల్లీ రాష్ట్రం లో ఆధార్ కార్డుల సమాచారం వుండే ఓ యాప్‌ను ఇతడు హ్యాక్‌చేసి సమాచారాన్ని బహిరంగ పరిచినందుకు అరెస్టుచేశారు. అయితే బెయిల్‌పై వచ్చిన ఇతను వారంక్రితం తెలంగాణ పోలీసు విభాగంలోని హాక్‌ఐ యాప్‌ను హ్యాక్ చేసి అందులోని సమాచారాన్ని చోరీచేశాడు.

## తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి

### సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ చిత్రా రామ చంద్రన్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పి లేట్ ట్రిబ్యునల్ ఛైర్‌పర్స న్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి(రిటైర్డ్), తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యులుగా పల్లె ప్రదీప్‌కుమార్‌రెడ్డి (అడ్వకేట్, జ్యూడిషియల్ మెంబర్), రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిత్రారామచంద్రన్ (టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ మెంబర్) బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వ జిఒ నం.67 ద్వారా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా, జిఒ నెం.68 ద్వారా సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చిత్రా రామచంద్రన్ నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేయగా, వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్‌పర్స న్, సభ్యులకు 'రెరా' అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, సభ్యులు కె.శ్రీనివాస్‌రావు, జె.లక్ష్మీనారాయణ, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్‌పర్స న్, సభ్యులతోపాటు రెరా అథారిటీ ఛైర్మన్, సభ్యులు సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో 'రెరా' అడ్జుడికేటింగ్ ఆఫీసర్ లతీఫ్-ఆర్- రెహమాన్, 'రెరా' జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరి పాలనాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన భక్త జనం : సామాన్య భక్తులకు తిప్పలు

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**రోజుకో విధానం :** ఆలయంలో అధికారులు రోజుకోక విధానం అమలు చేస్తున్నారు. కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది. ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది. ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు. అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. గతంలో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. ప్రస్తుతం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దాంతో దళారులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆదివారం నుంచి ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించే వారితో వచ్చే దళారులను కంచుగడప వద్ద కట్టడి చేసారు. దాంతో భక్తులు అనందంగా భావిస్తున్నా, దళారులు మాత్రం గింజుకుంటున్నారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడు తున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి. ఇక్కడప్రోటోకాల్ దర్శనాల పేరిట దర్శనాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**పట్టించుకోని ఇఓలతో వ్యవస్థ అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారటానికి కారణం రెగ్యూలర్ ఇఓలు లేకపోవటం ఉద్యోగ విరమణ చేసే వారిని ఇక్కడ ఇఓలుగా నియమించుకోవటంతో వచ్చిన అధికారికి ఇక్కడి కొందరు సిబ్బంది ప్రలోభా లకు గురి చేస్తున్నారు. వారం రోజులుగా సంస్క రణలు అమలుకు నాయకుడు పట్టుపట్టడంతో భక్తులకు సంబరం, దళారులకు దుఃఖం అన్నట్లు మారింది. ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. ఆదివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతో పాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలను 5వేల మంది పూజలు జరిపించు కున్నట్లు ప్రకటించారు. ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

## ఆలిండియా జెఇఇ-అడ్వాన్స్‌2024లో 'శ్రీచైతన్య' విజయవాడ విజయకేతనం



సిద్ధార్థ్ రెడ్డి | జ్యోతిరాదియా | సాయిమోహిత్ | సాయి నాగభూషణ్

**అమరావతి, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జెఇఇ-అడ్వాన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో10లోపు 4,5,6,9,10 ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య విజయవాడ విభాగం నుంచి ఆలిండియా ఓపెన్ క్యాటగిరీ 100వ ర్యాంకు లోపు నలుగురు విద్యార్థులు ఎన్.సిద్ధార్థరెడ్డి 34వ ర్యాంకు, ఎస్.జ్యోతిరాదియా 55వ ర్యాంకు, పివిఎస్ సాయి మోహిత్ 71వ రా ంకు, టివి ఎస్ఎస్ నాగభూషణ్ 100వ ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన క్యాటగిరీ 500 ర్యాంకు లోపు 27 మంది, ఆలిండియా క్యాటగిరీ 1000 ర్యాంకు లోపు 46మంది విద్యార్థులు సాధించారు. శ్రీచైతన్యలోని సూపర్-60, సి-120, సి-ఐపిఎల్ మరియు ఐపిఎల్-ఐసి ప్రోగ్రామ్స్ వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్య ప్రతినిదులు అభినందించారు. ఈ విజయంలో ముఖ్యపాత్ర పోషించిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీకృష్ణ, డీన్స్, ప్రిన్సిపాల్స్

# ఐఐటి జెఈఈ అడ్వాన్స్ 2024 ఓపెన్ కేటగిరిలో

# 10లోపు 5 ఆలిండియా ర్యాంకులు శ్రీ చైతన్యవే




**హైదరాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** విడుదలైన ఐఐటి జెఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలలో ఆలిండియా మొదటి ర్యాంక్‌తో పాటు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 4,5,6,9,10,12,14 ర్యాంకులతో శ్రీ చైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, మొత్తం ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంలో దూసుకెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంకు రాఘవ శర్మ(242053073) ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వర్యాంకు రిథమ్ కేడియా (247025176), పుట్టి కుశాల్ కుమార్ 5వ ర్యాంకు(246150349), రాజదీప్ మిశ్ర 6వ ర్యాంకు(241016176), ధృవిన్ హేమంత్ దోషి 9వ ర్యాంకు(241106162), అల్లడబోయిన ఎస్ఎస్‌డిబి సద్దివక్ సుహాన్ 10వ ర్యాంకు (246119101) సాధించారు. ఓపెన్ కేటగిరిలో 10లోపు 5 ర్యాంకులతో పాటు 100లోపు 30 ర్యాంకులు, 1000లోపు 202 ర్యాంకుల, వివిధ కేటగిరిల్లో 100లోపు 146, 1000లోపు 721 ర్యాంకుల, మొత్తం అర్హత సాధించిన విద్యార్థుల 3,728 శ్రీచైతన్య విద్యార్థులే. ఈసారి ఐఐటిల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలో అత్యధిక శాతం శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరక్టర్ సుష్మా మాట్లాడుతూ... దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాకింగ్ సిస్టం ఇతంటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. అందువల్లే ఐఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లి తండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. 30 సంవత్సరాల వ్యవధిలో శ్రీచైతన్య ఆసియాలోనే అతిపెద్ద విద్యా సంస్థగా అవతరించింది.

## ఐఐటి జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో డా.కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంక్



**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పోటీ పరీక్షల ఫలితాలలో డా.కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో 5, 55 ర్యాంకులు సాధించారు. పుట్టి కుషల్ కుమార్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వర్యాంకు, సతివాడ జ్యోతి రాదిత్య 55వ ర్యాంకులు సాధిం చారు. అంతేకాకుండా మొదటి 100 లోపు వివిధ కేటగిరిలలో 3, 5, 9, 12, 17, 26, 28,45, 55, 55, 64, 88, వంటి ర్యాంకులు 12 సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

# తెలుగు రాష్ట్రాలతో పాటు సౌత్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ నారాయణదే



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్9:** జెఈఈ-అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సందేశ్‌భోగాలపల్లి(హెచ్‌టి నెం. 246136003) 3వ ర్యాంక్,రాజ్‌దీప్ మిశ్రా(24106176),6వ ర్యాంక్,ఎం,బాలాదిత్య(245005057),11వ ర్యాంక్,రాఘవ్ శర్మ(242053073),12వ ర్యాంక్, బిస్మిల్ సాహు(242072080) 16వ ర్యాంక్,ఆర్యన్ ప్రకాశ్(241104226),17వ ర్యాంక్,అమోఘ అగర్వాల్(241050091) 20వ ర్యాంకుతో పాటు 27,28,31,33,40, 45,49,51,54,59,63,66,70,74,76,77, 82,85,87,89,90,91,94,99 వంటి టాప్ 100లోపు 31 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకునారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూనారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అలాగే వివిధమ కేటగిరీలలో ఎం.బాలాదిత్య(245005057) ఓబీసీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,శ్రీచరణ్(246162014),పిడబ్ల్యూడి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,రాఘవశర్మ, జనరల్ ఈడబ్ల్యుఎస్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్, బిస్వాన్ ఎస్‌సి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,సుముఖ్ ఎస్టీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,గుండా జ్యోష్మిత జనరల్ పీడబ్ల్యుఎస్ పిడబ్ల్యుడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో ఏకంగా 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో పెను సంచలనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు, అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1,1,1,1,1,1,2,2,3,3,3, 4,4,5, 5,6,6,7,7,8 వంటి 10 లోపు 19 ర్యాంకులు 11,11,11,12,12,16,17,19,20,20 వంటి 20లోపు 29 ర్యాంకులు,100 లోపు 126 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణ సాటిలేరని,సాటిరారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 2,00,000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు.

అనితరసాధ్యమైన శిక్షణ,రీసెర్చ్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌లు,మైక్రోషెడ్యూల్,బెస్ట్ స్టడీ మెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘన విజయానికి కారణాలని తెలిపారు. 8వ తరగతి నుంచే జెఈఈకి అవసరమైన శిక్షణ అందిం చటంతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.